RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.


9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 230 మంగళవారం 18 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## తెలంగాణలో యూనివర్సిటీల పేర్లు మార్పు

- క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్
- తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఒకే పేరుపై రెండు రాష్ట్రాల్లో రెండు వర్సిటీలు ఉండకూడదనే పేరు మారుస్తున్నాం
- తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లు
- పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు
- వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు



తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై విశ్వవిద్యాలయాలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని

- మిగతా 2 లో

## కేటీఆర్,హరీశ్ రావుతో తీన్మార్ మల్లన్న భేటి





- తీన్మార్ మల్లన్న బిఆర్ఎస్ పార్టీకి దగ్గరవుతున్న సూచనలు
- ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లన్నను సస్పెండ్
- బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకుండిల్లీలో దర్నా చేస్తామని బీఆర్ఎస్ తరఫున మద్దతివ్వాలని కోరారు

## ఔరంగజేబు సమాధి వద్ద భద్రత పెంపు




- సందర్శకులకు ఆంక్షలు!
- మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలన్న డిమాండ్లు
- అధికార యంత్రాంగం అప్రమత్తం
- సమాధిని కూల్చాల్సిందేనంటూ విశ్వహిందూ పరిషత్ పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు
- ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే.. తామే సమాధి వరకూ మార్చ్ నిర్వహించి కూల్చివేస్తామని హెచ్చరిక

## 'ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు'




- న్యూజిలాండ్ ప్రధానితో మోదీ చర్చలు
- 'ఉగ్రవాదంపై మా ఇద్దరిది ఒకే అభిప్రాయం'
- ఉగ్రవాదానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు
- న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్‌తో మోదీ చర్చలు

## మరికొన్ని గంటల్లో భూమ్మీదకు సునీతా విలియమ్స్





- టైమ్ ప్రకటించిన నాసా
- అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్
- బచ్ విల్మోర్ దాదాపు తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లోనే
- నాసా-స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ-10 మిషన్‌లో భాగంగా

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ చెల్లించాం




- ఫీజు రీయింబర్స్‌మెంట్ పై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో వాడీ వేడీ చర్చ
- వైఎస్సార్సీపీ పెండింగ్ లో పెట్టిన 4200 కోట్ల బకాయిలను చెల్లిస్తున్నాం
- 16 నెలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ చెల్లించాం

## స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులు




- 10 సూత్రాలునిర్దేశించుకున్నాం
- విజన్-2047 డాక్యుమెంట్‌పై అసెంబ్లీలో లఘుచర్చ
- విజన్-2047పై ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగాం
- ఇంగ్లీష్ అనేది కేవలం కమ్యూనికేషన్ భాష మాత్రమే

2047 విజన్ డాక్యుమెంట్‌పై శాసనసభలో లఘు చర్చ జరిగింది. విజన్ డాక్యుమెంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని సీఎం వెల్లడించారు.దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 1990ల్లో సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020

- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

### 'ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు'



పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు చర్చలు ప్రారంభించాలని భారత్, న్యూజిలాండ్ నిర్ణయించాయి. రక్షణ, భద్రతాపరమైన సంబంధాలు బలోపేతం సహా సంస్థాగతపర్చాలని నిశ్చయించాయి. రక్షణ రంగంలో సహకారం కోసం రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని అంగీకారానికి వచ్చాయి. భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, వ్యవసాయం, విద్య, రక్షణ రంగాల్లో సంబంధాలను విస్తృతపర్చుకోవాలని ఇరువురు నాయకులు నిర్ణయించారు. "ఉగ్రవాదంపై మా ఇద్దరిది (న్యూజిలాండ్ ప్రధాని) ఒకే అభిప్రాయం. 2019 మార్చి15న క్రైస్ట్ చర్చిపై ఉగ్రదాడి జరిగినా లేదా 2008 ముంబయి దాడులు అయినా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఆమోదయోగ్యం కాదు. ఉగ్రవాదానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాదం, వేర్పాటువాదంపై భారత్, న్యూజిలాండ్ కలిసి పనిచేస్తాయి. న్యూజిలాండ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలపై మా ఆందోళనను తెలియజేశాం. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వ్యతిరేకంగా భారత్‌కు న్యూజిలాండ్ ప్రభుత్వం సాయం చేస్తుందని విశ్వసిస్తున్నా."ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి భారత్, న్యూజిలాండ్ మద్దతిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. ఇరు దేశాలు అభివృద్ధి విధానాలు విశ్వసిస్తాయని, విస్తరణవాదాన్ని కాదని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలు గురించి ప్రధాని మోదీతో చర్చించానని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ తెలిపారు.

### కేటీఆర్,హరీశ్ రావుతో తీన్మార్ మల్లన్న భేటి



తీన్మార్ మల్లన్న బిఆర్ఎస్ పార్టీకి దగ్గరవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఆయన అసెంబ్లీలో కేటీర్, హరీష్ రావులతో సమావేశమయ్యారు. గతంలో జరిగిన రాజకీయాల కారణంగా మల్లన్నతో భేటీకి వీరు ఆసక్తి చూపించకూడదు కానీ..పిలిచి కూర్చోబెట్టి చాలా సేపు మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లన్నను సస్పెండ్ చేశారు. బీసీ కులగణనపై మల్లన్న చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ బాగానే ఉపయోగించుకుంది. బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో దర్నా చేస్తామని బీఆర్ఎస్ తరపున మద్దతివ్వాలని కోరినట్లుగా తెలుస్తోంది.తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ఆయన ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ సమావేశానికి బీఆర్ఎస్ కు చెందిన కొంత మంది సహకారం అందించారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అంతకు ముందు బీఆర్ఎస్ పార్టీపై తీన్మార్ మల్లన్న ఓ రేంజ్ లో పోరాటం చేశారు. ఆయన యూట్యూబ్ చానల్ పై ఎన్ని సార్లు బీఆర్ఎస్ నేతలు దాడులు చేశారో చెప్పడం కష్టం. తీన్మార్ మల్లన్న కూడా చాలా రోజుల్లో జైల్లో ఉండాల్సి వచ్చింది. చివరికి బీజేపీ సాయంతో బెయిల్ తెచ్చుకున్నారు.అయితే ఏ పార్టీలో చేరినా సరే నిలకడగా ఉండని తీన్మార్ మల్లన్న ఇప్పుడు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా..తనను బయటకు గెంటేసే వరకూ పోరాడారు. ఇప్పుడు బీఆర్ఎస్ తో సన్నిహిత సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఆయన ఆసక్తి చూపినా బీఆర్ఎస్ లో చేర్చుకునేంత సాహసం చేయరన్న వాదన వినిపిస్తోంది. తీన్మార్ మల్లన్న సొంత పార్టీ ప్రణాళికాల్లో ఉన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.


### మరికొన్ని గంటల్లో భూమ్మీదకు సునీతా విలియమ్స్



మరికొన్ని గంటల్లో భూమ్మీదకు రానున్న సునీతా విలియమ్స్.. టైమ్ ప్రకటించిన నాసా. నాసా-స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ-10 మిషన్ ఐఎస్ఎస్‌తో ఆదివారం విజయవంతంగా అనుసంధానమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు వచ్చే సమయాన్ని నాసా తాజాగా ప్రకటించింది. ఈనెల 18 అంటే మంగళవారం సాయంత్రం 5:57 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) వారు భూమ్మీద ల్యాండ్ కానున్నట్లు తెలిపింది. ఫ్లోరిడా తీరానికి చేరువలో ఉన్న సముద్ర జలాల్లో స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ దిగుతుంది. అందులో నుంచి ఒక్కొక్కరిగా వ్యోమగాములను బయటకు తీసుకురానున్నట్లు నాసా ప్రకటించింది.సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ దాదాపు తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లోనే ఉంటున్న విషయం తెలిసిందే. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. వారిని భూమికి తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవుతూ వస్తున్నాయి.ఈ క్రమంలోనే వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్‌లు సంయుక్తంగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. ఇందులో భాగంగా ఫాల్కన్-9 రాకెట్‌ను మూడురోజుల క్రితం ప్రయోగించాలనుకున్నప్పటికీ.. గ్రౌండ్ సపోర్ట్ క్లాంప్ ఆర్మ్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో చివరి నిమిషయంలో రద్దు చేశారు. ఇక శనివారం రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. నాసా-స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ-10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ నిగింలోకి దూసుకెళ్లింది.భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు అమెరికాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ డ్రాగన్ క్యాప్సుల్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. ఈ ప్రయోగంద్వారా నలుగురు వ్యోమగాములు మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈ నలుగురు వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానంలో పనిచేయనున్నారు.

# తెలంగాణలో యూనివర్సిటీల పేర్లు మార్పు

మొదటిపేజీ తరువాయి




విశ్వవిద్యాలయాలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో రేవంత్ మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రానికి ప్రతిపాదిస్తున్నట్లు గుర్తు చేశారు.తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అనేక విశ్వవిద్యాలయాల పేర్లు మార్చుకున్నామని సీఎం గుర్తు చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసమే కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, పీవీ నరసింహారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, కాళోజీ నారాయణరావు పేర్లు పెట్టుకున్నామని అన్నారు. అదే ఒరవడిలో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెడుతున్నామని, తెలంగాణ సమాజానికి ఆయన ఎంతో సేవ చేశారని తెలిపారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారని, నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని, పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని తెలిపారు.దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, విశ్వాసం, నమ్మకం ఉందని అన్నారు. మతం, కులం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదని సూచించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు లేఖ రాస్తానని, దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకుందామని అన్నారు. ఈ మేరకు కేంద్రం నుంచి అనుమతి తీసుకురావాలని కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను కోరుతున్నానని పేర్కొన్నారు.

**నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు :** బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతామని, ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత అని, గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారని సీఎం కొనియాడారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు."తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నాం. కొన్ని వర్సిటీలకు జయశంకర్, కాళోజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ పేర్లు పెట్టుకున్నాం. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నాం. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో అదే పేరుతో కొనసాగుతోంది."

# స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులు

మొదటిపేజీ తరువాయి



తీసుకువచ్చామని గుర్తు చేసారు. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందన్నారు.2047 వికసిత్ భారత్‌ను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. అందుకే ఏపీ కూడా అభివృద్ధి దిశగా అడుగులేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. ఎమ్మెల్యేలను భాగస్వాములు చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లను కూడా రూపొందించామన్నారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారటమే లక్ష్యమని స్పష్టం చేసారు. అలాగే 308 లక్షల కోట్ల రాష్ట్రస్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు చేశామన్నారు.ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి రేటుతో 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. మొత్తంగా జీఎస్డీపీ 18 ,65,704 కోట్ల మేర , తలసరి ఆదాయం 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.ఇంగ్లీష్ అనేది కేవలం కమ్యూనికేషన్ భాష మాత్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషలో చదివి రాణించిన వారే ఎక్కువ అని అన్నారు. భాష ద్వేషించడానికి కాదు ఉపాధి కోసం ఎన్నో భాషలు నేర్చుకోవాలన్న సీఎం, దీనిపై లేని పోని రాజకీయాలు చేయటం సరికాదని హితవు పలికారు. నియోజకవర్గాల వారీగా విజన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చైర్మన్‌గా ఈ కమిటీ నియామకం అవుతుందన్నారు. ఒక ఎంబీఏ చదివిన నిపుణుడ్ని కూడా విజన్ అమలు కోసం నియమిస్తామని సీఎం తెలిపారు. అలాగే ఈ విజన్ లక్ష్యాల సాధన కోసం ర్యాంకింగ్ లు కూడా ఉంటాయన్నారు.ప్రతీ మూడు నెలలకూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో దీనిపై సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సర్వేలు కూడా నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. రియల్ టైమ్ పీ4 డాష్ బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలను కూడా రియల్ టైమ్?లోనే భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను తీసుకునే నిర్ణయాల్లో మార్పు చేర్పులు చేస్తామన్నారు. పీ4ను ఉగాది రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మొత్తంగా 35 లక్షల మంది పేదరికంలో ఉంటే మొదటి దశలో 20 లక్షల మంది రెండో దశలో 15 లక్షల మందిని పెడతామన్నారు. వీరికి చేయూత ఇచ్చేందుకు వీలుగా జాబితాను కూడా సిద్ధం చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా పీ4 కార్యక్రమం సక్రమంగా అమలు కావాలని తెలిపారు. 2029న ప్రజలకు ఏం చేస్తామో చెప్పి ఎన్నికలకు వెళదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ చెల్లించాం



మొదటిపేజీ తరువాయి

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన 4200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందని మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో వాడీ వేడీ చర్చ జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను అవస్థలు పడేలా చేస్తోందంటూ వైఎస్సార్సీపీ సభ్యుల ఆరోపణలకు లోకేశ్ దీటుగా సమాధానం ఇచ్చారు.

**16 నెలల బకాయిలను చెల్లించాం :** లోకేశ్ 2019 ముందు అప్పటి ప్రభుత్వం పెట్టిన బకాయిలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం 16 నెలలకు చెల్లించిందని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని లోకేశ్ అన్నారు. విద్యావ్యవస్థపై చర్చించేటప్పుడు వైఎస్సార్సీపీ వారు సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లి ఇప్పుడు మాట్లాడటమేంటని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం జీవో 77 తీసుకువచ్చి ప్రైవేటు విద్యా సంస్థల్లో పీజీ చదివే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ నిలిపివేసిందని, ప్రైవేటు విద్యా సంస్థల్లో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ను పునరుద్ధరిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.ఇదే అంశంపై సమాధానం ఇచ్చిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు 2023-24 వరకు 4064 కోట్లు ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలు ఉన్నాయని ,వైఎస్సార్సీపీ వారే బకాయిలు పెట్టించి వారే తిరిగి ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది 787.84 కోట్లు ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులు విడుదల చేశామని, త్వరలో కళాశాలల యజమాన్యాల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు.సర్టిఫికెట్లు అందజేయాలని కలెక్టర్లకు ఆదేశాలు: గత ప్రభుత్వం వసతి దీవెన నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను వంచించిందని, గత ప్రభుత్వంలో ఫీజులు చెల్లించని లక్షలాది విద్యార్థులకు ధ్రువ పత్రాలు ఇవ్వకుండా వేధించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫీజుల కోసం ఒత్తిడి చేయకుండా సర్టిఫికెట్లు ఇప్పించాలని కలెక్టర్లకు ఆదేశించినట్లు తెలిపారు.

# ఔరంగజేబు సమాధి వద్ద భద్రత పెంపు




ఛత్రపతి శంభాజీనగర్ మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలన్న డిమాండ్లు వస్తున్న వేళ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ ప్రాంతంలో పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేసింది. మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ఆంక్షలు విధించింది. ఇకపై ఎవరైనా వెళ్తే భద్రతా సిబ్బంది వద్ద ఉన్న రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతో పాటు గుర్తింపు పత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.మరోవైపు, ఔరంగజేబు సమాధిని కూల్చాల్సిందేనంటూ విశ్వహిందూ పరిషత్ పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టడంతో పాటు మెమోరాండాలను సమర్పించింది. అంతేకాకుండా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ఇచ్చిన మెమోరాండంలో పలు అంశాలను ప్రస్తావించింది. మత మార్పిడికి నిరాకరించారన్న నెపంతో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ ఇద్దరు తనయులను ఔరంగ జేబు హత్య చేశారని, మరాఠా యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను హింసించి చంపడం, పలు ఆలయాలను ధ్వంసం చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల ఔరంగజేబు స్మారక చిహ్నం ఏదైనా బాధ, బానిసత్వానికి చిహ్నమని అందుకే ఆ సమాధిని పూర్తిగా కూల్చివేయాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే.. తామే సమాధి వరకూ మార్చ్ నిర్వహించి కూల్చివేస్తామని హెచ్చరించిన తరుణంలో స్థానిక అధికార యంత్రాంగం భద్రతను కట్టుదిట్టం చేయడం గమనార్హం.ఔరంగజేబు సమాధి వద్ద ఛత్రపతి శంభాజీనగర్ గ్రామీణ పోలీసులతో భద్రతను పెంచారు. ప్రవేశ ద్వారం నుంచి సమాధి స్థలం వరకు పలు సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేశారు. మొత్తం 50మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 20మంది స్థానిక పోలీసులు కాగా.. మరో 20మంది రిజర్వు పోలీసులను మోహరించినట్లు పేర్కొన్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో సమాధి వద్ద సందర్శకుల తాకిడి తగ్గింది.

# సామాజిక అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వ యూనివర్సిటీలు ఉండాలి

**కాకతీయ విశ్వవిద్యాలయ వి.సి కర్నాటి ప్రతాపరెడ్డి**







**హన్మకొండ /కాకతీయ యూనివర్సిటీ, మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** రాష్ట్రస్థాయిలో సామాజిక అవసరాలు విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని కాకతీయ విశ్వవిద్యాలయం వీసి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం %ణాఖా% రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్రెడ్డి అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీలో ని సెనేట్ హాల్లో "యూజీసీ నూతన నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో విసి కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవను అందిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల అభివృద్ధికి, పరిశోధనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, విశ్వవిద్యాలయాల్లో సరైన విద్యా బోధన జరగాలంటే టీచర్ల నియామకాలు జరపాలని కాకతీయ విశ్వవిద్యాలయం విసి గా అందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను అడ్డం పెట్టుకొని విసీలను నేరుగా కేంద్రమే విద్యకు సంబంధంలేని వ్యక్తులను నియమించడం వల్ల కేంద్రం కర్ర పెత్తనం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఇది రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నదని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారతదేశం ఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రొఫెసర్ సారంగపాణి మాట్లాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీలను విద్యార్థులే కాపాడుకో వాలని అందుకు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఉన్నత విద్యారంగాన్ని మరింత వ్యాపారమయంగా మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రైవేట్ యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు యూజీసీ విచ్చలవిడి అనుమతిలిస్తుందని మరోపక్క పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమో క్రసీ నగర కార్యదర్శి నున్న అప్పారావు, పిడిఎస్యు జాతీయ నాయకులు ఈడంపాక విజయ్ కన్నా, పిడిఎస్యు నాయకులు డాక్టర్ సూత్రపు అనిల్,పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాం బ, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా పిడి ఎస్యు జిల్లా అధ్యక్షుడు రాచకొండ రంజిత్ యూనివర్సిటీ అధ్యక్ష కార్య దర్శులు పవన్ కళ్యాణ్ వంశీకృష్ణ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వ్యవస్థని నిర్వీర్యం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర

**టీచర్ ఆయాల కు ఉద్యోగ బాధ్యత విరమణ వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలి**

**సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు కల్లూరు మల్లేశులు**




**భువనగిరి,మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పండు కల్లూరి మల్లేశం లో ధ్వజమెత్తారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పదవీ విరమణ పొందిన టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు క్షల రూపాయల చొప్పున వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 17, 18 తేదీలలో వంట వార్ప నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థలో 50 సంవత్సరాల నుండి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ ,మాతా శిశు మరణాలను తగ్గించి దేశం ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ సహాయకుల సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. సమస్యలు పరిష్కరించేది పోయి అంగన్వాడి వ్యవస్థని నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని పీఎం శ్రీ పథకం ఎన్ ఈ పి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపియ్యడానికి కుట్ర జరుగుతుందన్నారు.దీనివల్ల ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే దీని వల్ల అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవను ప్రజలకు దూరం అవుతాయని ఇవేవీ కాకుండా కేవలం ప్రజలకు ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నది. వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలు చేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న సిలువేరు రమా కుమారి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉందన్నారు.పేద ప్రజలతోపాటు అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు .మొబైల్ అంగన్వాడి సెంటర్ రద్దుచేసి, ఐసిడిఎస్ సేవలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని , బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని ,పక్క భవనాలు మౌలిక వసను కల్పించాలని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ ,సునీత , వసంత , ఉమా ,పద్మ, ప్రమీల షాహిదా , రుక్మిణి ,కళ్యాణి, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించాలి

**సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న**
**రాజకీయ పార్టీల నాయకుల డిమాండ్**



**భువనగిరి ,మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణం రూ. 500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎండిపోతున్న పంట పొలాలకు ,సాగునీరు అందించడానికి, మల్లన్న సాగర్ ద్వారా బస్వాపురం ప్రాజెక్టుకు టీఎంసీ నీళ్లు తీసుక రావాలి. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టి.ఎన్.జి.ఓ భవన్, సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ జిల్లాలో 10 మండలాలు 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు ప్రభుత్వము నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని అన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయిస్తే, బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం, లప్పనాయక్ తండ, చౌకులతండ గ్రామ ప్రజలకు ఇండ్లకు, భూములకు పరిహారం తో పాటు నూతన గ్రామాల నిర్మాణం కూడా పూర్తి అవుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇన్చార్జి మంత్రి, ప్రాజెక్టు పరిధిలోని శాసనసభ్యులు కూడా నిధులు తెచ్చె విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఎండల తీవ్రత వల్ల ప్రాజెక్టులో ఉన్న నీళ్లు తగ్గాయని ,వెంటనే మల్లన్న సాగర్ ద్వారా టీఎంసీ నీళ్లు తీసుకువచ్చి ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులు నింపి సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని వారు కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ నిర్వాసితులను ఆదుకోవాలని, ఒక టీఎంసీ నీళ్లు తీసుకురావాలని తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ సర్పంచ్ లు కొండ స్వామి, ఎదునూరు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజాసంఘాల నాయకులు కొండ అశోక్, గంధమల్ల మాతయ్య, మోటె ఎల్లయ్య, వడ్డెబోయిన వెంకటేష్, రాంపల్లి వెంకటేష్, శీలం స్వామి, నకిరేకంటి బాలయ్య, ఏ. ఐలయ్య, ఎడ్ల నారాయణరెడ్డి, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆక్రమిస్తే కేసులు, పెద్దలు ఆక్రమిస్తే ప్రేమలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేసి భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి. సిపిఎం నర్సంపేట మండల, పట్టణ కార్యదర్శులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ నర్సంపేట పట్టణంలోని సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేసి, అక్రమ నిర్మాణం చేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని నర్సంపేట మండల తహసిల్దార్ (ఆర్ ఐ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేదవారికి ఒక న్యాయంగా ధనవంతులకు ఒక న్యాయంగా మున్సిపాలిటీ మరియు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు కోరబోయిన కుమారస్వామి,హన్మకొండ శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు పేదవారికి ఒక న్యాయంగా ఉన్నవారికి ఒక న్యాయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నర్సంపేట పట్టణంలో నిరుపేద కుటుంబాలు స్థలం కొనుగోలు చేసి నివాసం ఉండడానికి ఇల్లు కట్టుకుంటుంటే ప్రభుత్వ భూమి అని అనుమతులు లేవని ఆ ఇంటిని రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు కూల్చివేసిన ఘటనలు అనేకం ఉన్నాయి,మరి ఏకంగా ప్రభుత్వ భూమి 121 సర్వే నంబర్ లో ఓ ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి వ్యక్తి రాత్రికి రాత్రి బోరు వేసి పిల్లర్స్ నిర్మిస్తే,అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఫిర్యాదు చేస్తే అధికారులు వచ్చి పనులు ఆపాలని చెప్పినప్పటికీ కూడా వారి మాటలను లెక్కచేయకుండా భూ కబ్జాదారులు ఈరోజు వరకు కూడా అలానే అక్రమ నిర్మాణం చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని అన్నారు.పేదోడు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ఆగామేఘాలమీద రెవెన్యూ అధికారులు వచ్చి పేదోళ్లపై కేసులు పెట్టే రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదు చేసిన ఈరోజు వరకు అక్రమ నిర్మాణాన్ని కూల్చేయకుండా వారిపై కేసులు నమోదు చేయకుండా పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మతలాబు ఏమిటి అని ప్రశ్నించారు.అతను ఆర్థికంగా బలమైనటువంటి ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి అతని నుండి ముడుపులు వస్తాయని ఉద్దేశంతో కాలయాపన చేస్తున్నారా అని ఆరోపించారు. పట్టణంలో ఇండ్లు లేనీ అనేకమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు కావాలని ఎన్ని సార్లు విన్నపాలు చేసిన కనీసం స్పందించని అధికారులు, పేదలు ఇంటి స్థలాలు కావాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే దాడులు చేసి కేసులు పెట్టే అధికారులు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే వారి మీద చర్యలు తీసుకోకుండా కేసులు పెట్టకుండా ప్రభుత్వ భూములను కాపాడకుండా భూకబ్జాదారులకు వంత పాడడం సరికాదని హితవు పలికారు.నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సొంత భవనాలు నిర్మాణాలు లేక అద్దె భవనాలల్లో విధులు నిర్వహిస్తున్నారని, అనేక మంది నిలువ నీడ లేని పేదలు ఉన్నారని అన్నారు, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని 121 సర్వే నంబర్ లో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు జగన్నాధం కార్తీక్, ఐటిపాముల వెంకన్న, దాసరి నరేష్,జాటోత్ వీరన్న, పసునూరి మహేష్, రమేష్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం 3 లక్షలు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు**



**ఏటూరునాగారం, మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** మార్చి 2025 - నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది: నిరుద్యోగిత రేటును తగ్గించండి..స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి. సామాజిక-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. చిటమట రఘు మాట్లాడుతూ, ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం, అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి అని అన్నారు. కావున ఏటూరునాగారం మండలం లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియచేయాలని రఘు పిలుపునిచ్చారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్




**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, మార్చి 17 :** బోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ తో పాటు హాల్ టికెట్లను అందజేశారు. విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు అన్నారు. టీచర్లందరూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం




**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 17 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్ పల్లి విభాగం , సికింద్రాబాద్ జిల్లా, బేగంపేట్ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పీజీ కాలేజీ వద్ద ధర్నా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్ మాట్లాడుతూ అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ 15 శాతం నిధులు కేటాయించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యశాఖ మంత్రిని నియమించాలి, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి ఆయన డిమాండ్ చేసారు. అనంతరం సికింద్రాబాద్ జిల్లా కన్వినర్ చెర్క బాలు మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.యూనివర్సిటీలో ఉన్న అన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రేగ్యులరైజ్ చేయాలని, యూనివర్సిటీలో (సికింద్రాబాద్ పీజీ కాలేజీలో) విద్యార్థులకి హాస్టల్ వసతి కల్పించాలి నూతన భవనాలు నిర్మించాలని తెలిపారు.విద్యార్థుల గొంతు నొక్కుతూ, విద్యార్థుల హక్కులను కాలరాస్తు ఓయూ వీసీ తీసుకోచ్చిన సర్క్యులర్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.విద్యారంగానికి 15% నిధులు కేటాయించి పెద్ద పీట వేయాలని , పెండింగ్ లో 8000 కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అభి, జ్యోష్న, శివాని, పవన్, కృష్ణ, శ్రీకాంత్, రవి, రాజు, అబిలాష్, ప్రసాద్, పరమేష్, అలిఫియా, అంకిత, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

**చంద్ర ఫామ్స్ రిసార్ట్స్ ఫ్లాట్స్ బాధితులు కలెక్టర్‌కు వినతి**

**భువనగిరి ,మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** ప్రతి నెల డబ్బులు కట్టి తీసుకున్న తమ ఫ్లాట్లను, తమకు ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.సోమవారం ప్రజావాణి లో యాదగిరిగుట్ట గుండ్లపల్లి కి చెందిన బాధితులు ఫిర్యాదు చేశారు.సర్వే నెంబర్ 67 (అ) లో ఎకరా ఇరవై ఒక్క గుంటల భూమిని 42 ప్లాట్లుగా చేసి సూదగాని నరసింహ, సూదగాని వెంకటేష్ లు శ్రీ చంద్ర ఫామ్స్ రిసార్ట్స్ కు అమ్మడం జరిగిందని ,ఆ క్రమంలో రిసార్ట్స్ వాళ్ళు 2010లో డాక్యుమెంట్ 72 41/2010 రిజిస్ట్రేషన్ చేసుకుని తదనంతరం ప్లాట్ల విక్రయం జరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ప్లాట్లు కొనుగోలు చేసినట్లు బాధితులు వివరించారు. 2018లో ఎరుకల సుధారాణి మహేందర్ లు ఫ్లాట్ ల లో ఉన్న హద్దు రాళ్ళను తొలగించారని ,అట్టి విషయమై చంద్ర ఫామ్ రిసార్ట్స్ యజమాని సంప్రదించగా మీకు న్యాయం చేస్తానంటూ కాలయాపన చేయడంతో గత్యంలేక తహసిల్దార్ దృష్టికి తీసుక పోగా అది సీలింగ్ ల్యాండ్ గా తేల్చడంతో బాధితులు అయోమయం పడ్డారని,అటు తర్వాత తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త ఎరుకల మహేందర్ తన భార్య సుధారాణి కి ఆమె తండ్రి పసుపు కుంకుమ భరణం కింద ఇచ్చారని అందులో 1000 గజాల స్థలానికి మున్సిపాలిటీ నెంబరు టాక్స్ విషయాన్ని బహిర్గతం చేస్తున్నారని బాధితులు కలెక్టర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌కు ఘన సన్మానం



**గజ్వేల్, మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని కొండపోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్. అనంతరం జగదేపూర్ మండల బిజెపి అధ్యక్షులు దాసరి ఐలయ్య యాదవ్ మరియు గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం బైరి శంకర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు శ్రీను, జగదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి మేడ. అజిత్ రెడ్డి, బింగి. భాస్కర్ మాజీ ఎంపీటీసీ, జంబుల.దశరెడ్డి, మండల కార్యదర్శి బత్తుల. వెంకటేష్, జగదేవపూర్ మండల సోషల్ మీడియా వట్టెల.శ్రీకాంత్, మహిళా మోర్చా వివిధ గ్రామాల గొల్ల మరియు కురుమ కార్యకర్తలు మహిపాల్, బింగి. శేఖర్, అనిల్, సత్యనారాయణ, మల్లేశం, భాను, వెంకటేష్, యాదగిరి,మల్లేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళితుల భూముల అక్రమంగా రిజిస్ట్రేషన్

**ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బాధితులు**



**భువనగిరి, మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** దళితుల భూముల రికార్డులలో అక్రమంగా శివరాత్రి నెహ్రూ కుటుంబ సభ్యుల పేరు నమోదు చేసుకున్న విషయమై ఆందోళనతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 18, 27, 371, 393, 395, 391లు 10 మంది దళితులకు చెందిన 12 ఎకరాల భూమి.ఇటీవల కాలంలో రికార్డులలో వడ్డెర బీసీ కి చెందిన శివరాత్రి నెహ్రూ కుటుంబం సభ్యుల పేరు రికార్డులలో రావడంతో, దళితులు ఒక్కసారిగా అయోమయం నెలకొని మాకు సంబంధించిన భూములలో అక్రమంగా పేరు నమోదు కావడం పై పారునంద ముకుందా,మారమ్మ, పెంటమ్మ సత్తయ్యదళితుల కుటుంబాలలో ఆందోళన చెందుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు న్యాయం చేయండి అంటూ వినతిపత్రం సమర్పించారు. దళితుల భూములకు సంబంధించిన రికార్డులలో అక్రమంగా పేరు నమోదుకు గల కారణం పై విచారణ చేసి కారకుల పై చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు. కలెక్టర్ కు దరఖాస్తు పెట్టుకున్న దళితులు లక్ష్మయ్య, ఏ నరసింహ, ఎం బాలయ్య, ఎం శేఖర్, పి ముకుంద, ఎస్ మల్లేష్, టి రామ్మూర్తి, జి నాగరాజు, జై సత్తయ్య, పి రాజయ్య, బి రామచంద్రయ్య, ఏ రాజు, జి ప్రవీణ్, మారెమ్మ, జె వెంకటేష్, బాధిత దళితులకు మద్దతుగా మాజీ సర్పంచ్ లు జి మల్లారెడ్డి, ఫర్జానా, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, ఉపేందర్ రెడ్డి, జి వీరేష్, సోమ బుచ్చిరెడ్డి, జి బాలరాజు, పి సోమయ్య పి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించండి



**కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి,మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, సివిల్ సప్లైస్ 2,దేవాదాయ శాఖ 2, జిల్లా కో ఆపరేట్ , ఆర్ అండ్ బి , జిల్లా సంక్షేమ , లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన నాయిని సందీప్



**గజ్వేల్, తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఎంపీ రఘునందన్ రావును సన్మానించిన గజ్వేల్ బిజెపి నాయకుడు నాయని సందీప్ అనంతరం నాయిని సందీప్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గజ్వేల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మా ఇంటికి వచ్చి తేనేటి విందు స్వీకరించడం జరిగిందని ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్ రావు, మనోహర్ యాదవ్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదిగా విద్యార్థినిలకు కంటి అద్దాల పంపిణీ



**ములుగు, మార్చ్ 17 తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం లోని భాగంగా కంటి సెలు కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ,కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రారంభించారు. రాష్ట్రీయ బాల సస్త్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కంటి చేఅద్దాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కంటిలోపాలను కంటి అద్దాలతో పాటు, పోషకాహార మైన ఆకు కూరలు, గుడ్లు ,చేపలు పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాల కొరకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేశాము. ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు మరియు సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరుపుతామని డిఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,డెమో. సంపత్ డాక్టర్. శ్రీలత, డాక్టర్. మల్లికార్జున్ , పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ ,ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?



ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కుప్లైలు కూడా ఇచ్చేస్తుంటాయి.

మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండీషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేత



**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్, మార్చి 17 :** పద్మారావు నగర్ లోని శ్రీవత్స నృసింహ పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో సోమవారం స్వర్గీయ పాలపర్తి వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేశారు. ముగ్గురికి వీల్ చైర్లు, ఒకరికి కమోడ్ తో కూడిన వీల్ చైర్, ఒకరికి ఎడమ కాలు, మరొకరికి కృత్రిమ, ఇద్దరికీ కాలిపర్లను అందజేశారు. ఈ సందర్భంగా 100వ పుట్టినరోజు జరుపుకుంటున్న విష్ణుభోట్ల సౌభాగ్య లక్ష్మి కుటుంబ సభ్యులు సమకూర్చిన 'విష్ణుభోట్ల సౌభాగ్య లక్ష్మి సేవారథం' పేరుతో నూతన ఎలక్ట్రిక్ ఆటోను జనహిత సేవా ట్రస్ట్, జానకి జీవన్ మానసిక దివ్యాంగుల పాఠశాలకు విరాళంగా అందజేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు చేయూతనందించినదాతలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవత్స నృసింహ పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాలపర్తి రమేష్, జనహిత సేవా ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, విష్ణుభోట్ల సౌభాగ్య లక్ష్మి మనవరాలు డాక్టర్ జే. అనుపమ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న అనితమ్మ మరియు ,మహేశ్వరం నియోజకవర్గం, మహిళా అధ్యక్షురాలు సమత



**మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్ :** మహేశ్వరం నియోజక వర్గం మరియు మండల కేంద్రం పరిధిలో ని మండల పరిషత్ కార్యాలయంలో మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, నియోజకవర్గ ఇన్చార్జ్ కేఎల్ఆర్ గారు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారు, కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి గార్లతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ మరియు వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య గారి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, కాంగ్రెస్ నాయకురాలు, ఆర్ట్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి .మరియు మహేశ్వరం నియోజకవర్గం,మహిళా అధ్యక్షురాలు సమత లి, ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతా రామ కల్యాణ తలంబ్రాలు

డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** 17/03/205(సోమవారం )టిజిఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండు యందు గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నరేందర్ మరియు కార్గో ఏజెంట్స్ వద్ద 151/-రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణి చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కొరకు 9154298763, 9704991357నంబర్లను సప్రదించగలరు.

# ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్ధవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?

అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# ఊగిసలాటలో మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# కొలెస్ట్రాల్‌ను కడిగేసినట్లు క్లీన్ చేసుకోవచ్చు



రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే గుండెకు ఎంతో కీడు చేస్తాయి. మనం తినే ఆహారాల వల్లే చాలా వరకు రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్, శాచురేటెడ్ కొవ్వులను అధికంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోయి దాంతో గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ బారిన పడతారు. అలాగే ఫైబర్ తక్కువగా తిన్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజువారి దినచర్యలో భాగంగా తీసుకుంటే అధిక కొలెస్ట్రాల్ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల అవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీంతోపాటు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

### వెల్లుల్లి

మనం ఆహారంలో భాగంగా వెల్లుల్లిని అప్పుడప్పుడు తింటుంటాం. అయితే శరీరంలోని కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ లెవల్స్‌ను తగ్గించడంలో వెల్లుల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది. వెల్లుల్లిని రోజూ ఉదయం పరగడుపునే 2 రెబ్బలను తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో ఎల్‌డీఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను, ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గించగలదు. కనుక దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కనుక రోజూ పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినడం అలవాటు చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

### అల్లం

మనం తరచూ అల్లాన్ని కూడా వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పలు రకాల కూరలు, సూప్స్‌తోపాటు టీలోనూ వేస్తుంటాం. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అల్లం గుండె సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అల్లం శరీరంలోని ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తుంది. ఓవరాల్‌గా లిపిడ్ ప్రొఫైల్స్‌ను మెరుగు పరుస్తుంది. కరెంట్ ఫార్మాసూటికల్ డిజైన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ అల్లాన్ని ఏదో ఒక విధంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### పసుపు..

పసుపును కూడా మనం వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇది కూడా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించగలదు. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల పసుపును తింటే గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. రోజూ రాత్రి పాలలో పసుపు కలుపుకుని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో మెంతులు కూడా ఎంతో పనిచేస్తాయి. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మేలు జరుగుతుంది. అదేవిధంగా దాల్చినచెక్క నీళ్లను తాగుతున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె సైతం ఆరోగ్యంగా ఉంటుంది.

## పరమ శివుడు.. పంచముఖుడు

ఇన్ఫోగ్రాఫిక్



శివుడి రూపాల్లో పంచముఖ స్వరూపం ఒకటి. మామూలుకు భిన్నంగా ఉండే ఈ ఐదు ముఖాల శివుడి రూపం పంచభూతాలకు ప్రతీక. ఇవి శివుడి పంచకృత్యాలైన.. సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలను సూచిస్తాయి. అందుకే శివుణ్ని పంచముఖుడు, పంచవక్త్రుడు అని పిలుస్తారు. ఆదిదేవుడి ఐదు ముఖాల విశేషాలను తెలుసుకుందాం.

### సద్యో జాత

అప్పుడే పుట్టిన అని ఈ పదానికి అర్థం. ఇది పశ్చిమ దిశను చూస్తున్నట్టుగా ఉంటుంది. భూ (పృథ్వీ) తత్వానికి సంకేతం. మనిషి సహా మన చుట్టూ ఉన్న కదిలేది, కదలనిదీ అయిన సర్వ సృష్టికీ శివుడే మూలం. ప్రకృతిలోనూ, ప్రాణుల్లోనూ ఉన్నది ఈశ్వరుడే. ఈ సృష్టినీ, అందులోని జీవాన్నీ సమతూకంలో ఉంచేదీ మహేశ్వరుడే.

### వామదేవజి

వామ అంటే ఉత్తర, అందమైన అని అర్థాలు. అలా ఉత్తర దిశగా చూసే ముఖం వామదేవ. ఈ రూపంలో శివుడు సృష్టిని రక్షిస్తాడు. ఇది నీటికి సంకేతం. మన శ్వాసక్రియ, జీర్ణక్రియకు శక్తిని అందించేదీ ఆయనే. జీవులన్నిటికీ ప్రాణావసరమైన గాలి, నీరు, ఆహారం అందించి బతుకును సుసాధ్యం చేసేది కూడా పరమశివుడే.

### అఘోర

ఇది దక్షిణ దిక్కుకేసి చూస్తూ ఉంటుంది. అగ్నికి గుర్తు. విశ్వాన్ని సృష్టించిన విశ్వనాథుడే సర్వాన్నీ నాశనం చేస్తాడు. తనలో కలిపేసుకుంటాడు. అలా సృష్టి చక్రాన్ని తన నియంత్రణలో ఉంచుకుంటాడు. అంటే సృష్టించేదీ, రక్షించేదీ తానే%ొ% ముగించేదీ తానే. అఘోర రూపం శివుణ్ని లయకారుడిగా చూపుతుంది. జీవితంలో మార్పు తప్పదని సూచిస్తుంది.


### తత్పురుషజి

ఈ ముఖం తూర్పు దిశగా మళ్లి ఉంటుంది. ఇది తిరోధాన కృత్యానికి సంకేతం. అంటే శివుడే శాశ్వతుడు మనం అనిత్యులం అని తెలుసుకోకుండా మాయలో పడేసేదీ ఆయనే అని తిరోధాన పదానికి అర్థం. ఈ రూపం వాయు తత్వానికి సూచిక. సృష్టికర్త అయిన శివుడే సృష్టిని తన మాయలో మునిగేలా చేసి, జీవులు తమ నిజ స్వరూపం గానీ, పరమశివుడి ఉనికిని గానీ తెలుసుకోకుండా చేస్తున్నాడు. అది తెలుసుకున్న నాడు మోక్షం సిద్ధిస్తుంది.

### ఈశాన

సృష్టి మొత్తానికీ అధిపతి ఈశ్వరుడే అని దీని అర్థం. పైకి చూస్తున్నట్టు ఉండే ముఖం ఈశాన స్వరూపం. ఆకాశ తత్వానికి ప్రతీక అయిన ఈ రూపం శివుడి అనుగ్రహ కృత్యాన్ని సూచిస్తుంది. సృష్టిలో సత్యం, అత్యున్నత జ్ఞానానికి నిలయం తానే అని శివుడు ఈ రూపం ద్వారా తెలియజేస్తాడు. అలా మనల్ని అనుగ్రహిస్తాడు. ఆయన అనుగ్రహం లేకుంటే మనకు ప్రశాంతత, జనన మరణ చక్రం నుంచి విముక్తి లభించవు.

## పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా శరీరంలో సంభవించే అద్భుతమైన మార్పులు ఇవే..!



పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. పొగ తాగడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. శరీరంపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావం పడుతుంది. అనేక వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పొగ తాగడం వల్ల చాలా మంది గుండె పోటు, క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. ఏటా వీరి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే పొగ తాగడం వల్ల తాగేవారికే కాకుండా వారి పక్కన ఉన్న వారికి కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఊపిరితిత్తుల్లో వ్యర్థాలు చేరి క్యాన్సర్ కు కారణం అవుతాయి. కనుక పొగ తాగడం అన్న అలవాటును మానుకోవాల్సి ఉంటుంది. అయితే పొగ తాగడాన్ని మానుకుంటే నెల రోజుల్లోనే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

### గుండె పోటు రాదు..

పొగ తాగడం మానేసిన వారిలో బీపీ గణనీయంగా తగ్గుతుంది. గుండె కొట్టుకునే వేగం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన ఏడాదిలోగా గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొగ తాగడం మానేసిన కొన్ని వారాల్లోగా ఊపిరితిత్తులు పూర్తిగా రికవర్ అయ్యే చాన్సులు ఉంటాయి. ఊపిరితిత్తుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దగ్గు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. పొగ తాగే వారిలో చాలా మందికి వాసన, రుచి సరిగ్గా తెలియవు. నాసికా రంధ్రాలు, రుచి కళికలు సరిగ్గా పనిచేయవు. కానీ పొగ తాగడం మానేసిన కొద్ది రోజులకు మళ్లీ ఎప్పటిలా అవి పని చేస్తాయి. దీంతో ఆహారం మీద దృష్టి పెడతారు. అలాగే వాసనలకు ప్రభావితం అవుతారు.

### క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది..

పొగ తాగడం వల్ల నోరు, ఆహార నాళం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. కానీ పొగ తాగడం మానేస్తే క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. శరీరంలో ఏవైనా చిన్నపాటి క్యాన్సర్ కణాలు ఉన్నా కూడా తొలగిపోతాయి. మంచి బలవర్ధకమైన ఆహారం తింటే క్యాన్సర్ కణాలను శరీరం నాశనం చేస్తుంది. దీంతో క్యాన్సర్ బారి నుంచి తప్పించుకోవచ్చు. పొగ తాగడం వల్ల దంతాలు, చిగుళ్లు తమ సహజసిద్ధమైన రంగును కోల్పోయి నల్లగా మారుతాయి. అలాగే నోట్లో బ్యాక్టీరియా చేరి నోటి దుర్వాసన వస్తుంది. నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. కానీ పొగ తాగడం మానేస్తే ఈ సమస్యలన్నింటి నుంచి తప్పించుకోవచ్చు. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసనకు అడ్డుకట్ట వేయవచ్చు.


### రోగ నిరోధక వ్యవస్థకు..

పొగ తాగడం వల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. దీంతో చిన్న వయస్సులోనే వృద్ధుల్లా కనిపిస్తారు. అదే పొగ తాగడం మానేస్తే చర్మం లోపల ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో చర్మం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. తిరిగి యవ్వనంగా మారుతారు. పొగ తాగడం వల్ల రోగ నిరోధక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా దగ్గు, జలుబు తరచూ వస్తుంటాయి. అయితే పొగ తాగడం మానేస్తే రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా మీరు అద్భుతమైన మార్పులను మీ శరీరంలో గమనించవచ్చు.

## వాస్తు వల్ల కలిసి వస్తుంది అంటారు.. ఎలా వస్తుంది?









వాస్తు వల్ల 'కలిసి వస్తుంది' అంటారు. ఏది కలిసి వచ్చేది? ఎలా వస్తుంది? అది అబద్ధం కాదా? బి. దాశరథి, చెర్లపల్లి. మీరు దేనిని కలిసిరావాలని అనుకుంటున్నారు? డబ్బునా? పదవినా? హోదానా? మీరు చేసే వ్యాపారాన్నా?.. ఇవి ఏవీ శాస్త్రానికి సంబంధించినవి కావు. శాస్త్రం ఉద్దేశం వేరు. మీ కోరికల లిస్టు వేరు. ఎందుకంటే.. మీకుండే కోరిక మరొకరికి ఉండకపోవచ్చు. మీకు ఇష్టమైనది ఇంకొకరికి ఇష్టం కాకపోవచ్చు. ఎందరు వ్యక్తులు.. ఎన్ని ఆలోచనలు. ఒక్కరికోసం, ఒక్కరి మనుగడ కోసం.. ఒక్క డబ్బుకోసం అంటూ ఒకచోట ఆగిపోయే దానిని శాస్త్రం అనడం చాలాతప్పు. వ్యక్తి ముందుగా వికాసం చెందాలి. అతను.. అతనికి అర్థం కావాలి. పని %-% పక్కనే ఫలితం ఉంటుంది. ఏ పనిని బట్టి ఆ ఫలితం తప్పక వస్తుంది. కలిసి రావడం అంటే.. మన అర్హత, మన నిజాయతీ, మన శ్రమ, మన జ్ఞానం (బుద్ధి), మన ప్రయత్నం.. ఇవి ముందు ఉండాలి. ఆ తరువాత ప్రకృతి సహకారం అనే శాస్త్ర అంతరంగం మనకు వేయివిధాలుగా తోడ్పడుతుంది. వంట చేయడానికి మంట ఉండాలి. ఆ మంటకు దైవకృప.. అంటే, నేచర్ సపోర్ట్ చాలా అవసరం. అద్భుతమైన కారు ఉంది. గొప్ప హైవే ఉంది. చక్కని డ్రైవింగ్ స్కిల్స్ ఉన్నాయి. దారిలో వెళ్తుంటే ఒక్కసారిగా తుఫాను %-% భారీ వర్షం %-% పిడుగులు %-% బీభత్సం ఉంటే.. ఏంటి పరిస్థితి? అప్పుడు నడక సాగుతుందా? ఇక్కడ వ్యక్తి ఉన్నాడా? మన మేధాశక్తికి కాలం అనుకూలం కావాలి. ఇది ప్రకృతి చట్టానికి పరిమితం. ఒక నియమం సృష్టిలో ఉంది. అంటే.. ఒక నియంత (రాజకీయపరమైన భావన కాదు) ఉన్నాడు విశ్వానికి. ఆయన చట్టపరిధిలో మన వ్యక్తిత్వం, మన గృహం ఉన్నప్పుడే విజయం! పట్టాలు తప్పనంత వరకే రైలు పరుగు. వ్యక్తిగత ధర్మం %-% కృషి ఉన్నంత వరకే కలిసి రావడం. మా ఇంటికి తూర్పులో ఇతరుల ఇల్లు ఉంది. మేము కాంపౌండు కట్టాలా? వాళ్లకు కాంపౌండు లేదు. ఎదుటివారి ఇంటిని మన హద్దుగా భావించకూడదు. అది వారి సొంతం. ఒక్కోసారి వాళ్ల ఇంటికి మన తూర్పు.. పడమర అవుతుంది. కాబట్టి, వాళ్లు కాంపౌండు కూడా కట్టకపోవచ్చు. అలాంటప్పుడు వారి ఇంటినుంచి వచ్చేవన్నీ మన ఇంటికే చెందుతాయి. ఒక ఇల్లు తన నిత్యవాడకంతో ఎంతో కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తుంది. పోతే.. వాళ్లవాళ్ల ఆహారపు అలవాట్లు ఎలా ఉంటాయో తెలియదు. అలా ఒక ఇంటి విధానం మన తూర్పును కలుషితం చేస్తుంది. తద్వారా మన ఇంటి వాతావరణం అనారోగ్యంగా మారుతుంది. కాబట్టి, ఎవరి హద్దులు వాళ్లు నిర్మించుకోవాలి. మీరు మీ ఇంటి హద్దును బట్టి కనీసం ఆరు అడుగులు ఎత్తు ఉండేలా కాంపౌండును కట్టండి. రెండు ఇండ్ల ప్రహరీల మధ్య స్థలం వదలాలి. అదికూడా మూడు అడుగులు. అయితే, వాళ్ల ఇల్లే వాళ్ల హద్దుమీద కట్టి ఉంటే.. మీరు కూడా మీ హద్దుమీదే కట్టండి. దానివల్ల మన హద్దులతో మన గృహం.. మన వాతావరణంలో ఉంటుంది. మా స్థలానికి ఉత్తరం రోడ్డు, తూర్పు రోడ్డు ఉంది. కానీ, చూసినవాళ్లంతా దిశలేని స్థలం అంటున్నారు. దానిని ఏం చేయాలి? అందులో ఇల్లు కట్టొచ్చా? బి. రవి, తేరాల. అది చక్కని వ్యాపార స్థలం. దిశలు లేని స్థలానికి భూమి బలం యాభై శాతమే ఉంటుంది. మీరు ఉత్తరం ముఖంగా అనుకునే ఆ దిశ.. మీకు ఈశాన్యం అవుతుంది. ఇలాంటి విదిక్కులు వచ్చినప్పుడు మీరు అనుకునే ఉత్తరం (ఈశాన్యం)లో రోడ్డు ఉంటే.. చాలా మంచిది. అలాగని గృహానికి అనుకూలం కాదు. ఏదైనా ఆఫీస్‌కు కానీ, వ్యాపార స్థలంగా కానీ చక్కగా వాడుకోవచ్చు. చాలా ప్రయోజనకర ఫలితాలు ఇస్తుంది. అలాంటివి ఎన్నోచోట్ల యోగిస్తున్నాయి. విదిక్కుల స్థలాల్లో నిర్మాణం చేసినప్పుడు దానికి విధివిధానాలు వేరుగా ఉంటాయి. సంపులు, బోర్లు, సెప్టిక్ ట్యాంక్, ఖాళీ స్థలం వదిలే విధానం, ఆఫీస్ అయితే కూర్చునే పద్ధతి.. అవన్నీ తెలుసుకొని నిర్మాణం చేపట్టండి. మీ ఇష్టం వచ్చినట్టు.. కాని దిశను తూర్పు అని, ఉత్తరం అని నిర్మాణం చేయకండి. దేనిని ఎలా కడితే బాగుంటుందో అలాగే కట్టాలి. ఇంటిలో ఈశాన్యంలో బరువు ఎందుకు వేయకూడదు? ఎక్కడ బరువు పెట్టాలి? మాది వ్యాపారం. స్థలం వాడకం ఎక్కువ. కె. చంద్రయ్య, ఆలేరు. ఎంత వ్యాపారమైనా దేని ప్రాముఖ్యం దానిదే కదా! ఇల్లు ఈశాన్యంలో బరువు వేయకూడదు అంటే.. ఆ దిశను మూయకూడదు అని అర్థం. ఇంటిలో ఎన్నో అవసరాలు ఉండొచ్చు. కొందరు అనేక వస్తువులు పెడతారు. తద్వారా అవి ఆ స్థానాన్ని కప్పేస్తాయి. అయితే, ఈశాన్యం వెలుగుతో ఉండాలి. తూర్పు %-% ఉత్తరాలకు ద్వారాలు, కిటికీలు పెద్దగా పెట్టడంలో ఉద్దేశం కూడా అదే! అది ఎక్కువ ఉదయపు కాంతి వచ్చేందుకు అనుకూలం. దానిని ఏవో బస్తాలు, డబ్బాలు పెట్టి కప్పకూడదు. అసలు మీ ఇల్లు పడమర వీధి ఇల్లా? తూర్పు వీధి ఇల్లా? అనేది తెలపలేదు. తూర్పు వ్యాపార గృహం అయితే.. ఈశాన్యంలోనే షట్టర్లు, ద్వారాలు ఉంటాయి. అప్పుడు మూసే అవకాశమే రాదు. ఇంట్లో కానీ, షాపులో కానీ నైరుతి %-% ఆగ్నేయం %-% వాయవ్యం %-% దక్షిణ %-% పడమర దిశలు వస్తుసామగ్రితో నింపుకోండి. తూర్పు %-% ఉత్తర %-% ఈశాన్యాలను నింపకండి. ఇంటికి అవి శ్వాస నాళాలు.

## శోక రాణులు 2



రమాయణం

నానమ్మ అంత్యక్రియలు మా ఊళ్లోనే చేశారు. చిన్నాన్న ఇల్లు దాటి వెళ్లొద్దు కనుక.. ఏవైనా పనులుంటే వాళ్ల కూతురు, మా కజిన్ సరస్వతక్కకి చెప్పేవాళ్లు. అలా.. ఒకరోజు కూనూరుకు వెళ్లి ఏవో వస్తువులు తెమ్మని పంపించారు. మమ్మల్ని రమ్మని పిలిస్తే మేమూ వెంట వెళ్లాం. మా సరస్వతక్క ఆరిందలా ఉండేది. తను అక్క కంటే రెండేళ్లు పెద్దది. అప్పటికి పదహారు %-% పదిహేడు ఏళ్లు ఉంటాయేమో.. అంతే! సినిమాల్లో సావిత్రిలా కళ్లు తిప్పుతూ, అప్పుడప్పుడూ కళ్లు వాల్చి మాట్లాడుతుండేది. కూనూరు వెళ్లి బండి దిగగానే ఇంటి ముందర బంకుల్లోనే (వరండాను బంకులు అనేవారు) కింద కూలబడి పెద్దగా ఏడవడం మొదలుపెట్టింది సరస్వతక్క. "ఓ ఉంకోమ్మా! మా ఉంకోమ్మా! నువ్వు ఎక్కడికి పోయినవు ఉంకోమ్మా! నువ్వులేని ఇంటికి ఒచ్చినము ఉంకోమ్మా! నీ ఇంటికి ఒచ్చినము ఉంకోమ్మా! నువ్వు అడివిల ఇల్లు కట్టుకోవటానికి పోయినవా ఉంకోమ్మా!.." ఇలా ఓ అయిదు నిమిషాలు రకరకాలుగా వర్ణిస్తూ ఏడ్చింది. అంతేకాదు, మమ్మల్ని కూడా ఏడవమని సైగ చేసింది. మాకేమో ఆ రంగంలో అంతగా నైపుణ్యం లేదు. అసలు ఆ రకంగా ఏడవాలని కూడా తెలియదు. పైగా తను ఇప్పటిదాకా నవ్వుతూ ఉండి.. ఒక్కసారిగా అలా ఏడుస్తుంటే నాకు ఆపుకోలేనంత నవ్వు వచ్చింది. ఈలోగా ఇంటిముందు చాలామంది గుమిగూడారు. అందులో ఒకాయన.. "ఏడ్వకమ్మాయి ఏడ్వకు! పాపం! ఏమయింది? ఎట్ల పోయింది దొర్సాని?! వారం కింద బాగుండె గద!" అని పరామర్శించాడు. ఇంకొకాయన.. అందర్నీ తోసుకుంటూ వచ్చి.. "పెద్దమ్మగారు మన మధ్య ఉండీఉండీ ఒక్కసారే దుబుక్కుమన్నరు" అన్నాడు. అతడు అన్న విధానానికి నేను ముఖం పక్కకు పెట్టి నవ్వకుండా ఉండలేకపోయాను. ఆ పక్కనే ఉన్న ఇంకొకామె.. "ఎట్ల అయితె గట్నే ఆయె గని, నువ్వుసుత పెద్దోండ్ల లెక్క శోకం బెట్టి మంచిగ ఏడుస్తానవ్! మీ నాయనమ్మ ఆత్మకు తుర్తి అయితది తియ్యి!" అంటూ.. "గీ వీళ్లెవలు?!" అనడిగింది. "మా పెదనాయన బిడ్డలు, మా చెల్లెండ్లు!" అన్నది సరస్వతక్క ముక్కు చీదుకుంటూ. "గీడ ఎప్పుడు కనబడ్లే !" అన్నదామె. "అవును! ఇక్కడ ఉండరు. ఘన్‌పూర్‌లో ఉంటరు" అన్నది సరస్వతక్క. ఆమె మమ్మల్ని కిందా మీదా చూసింది. మా నానమ్మ ఆత్మకు శాంతి లభించేలా బాగా శోకంపెట్టి ఏడ్చి ఆ వచ్చినామెకు విశ్వాసం కలిగించలేక పోయినందుకు నేను బాగా చింతించాను. మొత్తానికి మరి కొంతమంది వచ్చి పరామర్శించి, వాళ్లకోసం కూడా ఏడ్చేదాకా మా సరస్వతక్క ఇంట్లోకి రాలేదు. ఆ తర్వాతనే తీసుకెళ్లడానికి ఏవో సామాన్లు సర్దింది. "ఏడ్వకుంటే వీళ్లకు దుఃఖం లేదనుకుంటరు. మీకు ఎంత సైగజేసినా ఏడ్వరేందే?!" అని కొంచెం కినుకగా మమ్మల్ని అడిగింది. "మాకు నీ తీరుగ ఏడవరాదక్కా! అసలు ఏడ్పుడే ఒస్తలేదు" అన్నాం మేం. మా జవాబు తనకు సంతృప్తిని ఇచ్చిందో లేదో కానీ, సరస్వతక్క ఏమీ అనలేదు. మళ్లీ మా ఇంటికి వచ్చాక మాత్రం తన రేంజ్ పెరిగిపోయింది. బోలెడు ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. "అక్కడ అందరు ఒచ్చినారే?! మందలిచ్చిన్రా?!" అని చిన్నమ్మలూ, అత్తలూ అడిగినప్పుడు ఎవరెవరు ఏమన్నారో పూసగుచ్చినట్టు చెప్పింది సరస్వతక్క. తనెలా ఏడ్చిందీ, ఏమేం గుర్తు చేసుకున్నదీ వివరంగా చెబుతుంటే.. "ఎంతైనా ఆడిపిల్లల ప్రేమలే వేరు! అయినా ఇది బాగ వివరం గల పిల్ల" అని వాళ్లు మెచ్చుకుంటుంటే.. తన శ్రమకు తగిన ఫలితం దక్కిందని సరస్వతక్క సంతోషించింది. మేమూ ఆనందించాం.. మనకెటూ ఏడ్వడం రాదు కదా ! ఆ పన్నెండు రోజులూ మా అమ్మ పనితోనూ, వచ్చి పోయేవాళ్లను చూసుకోవడంలోనూ సతమతమై పోయింది. ఎప్పుడో ఓ పది నిమిషాలు తప్ప కనిపించేదే కాదు. ఇక నాన్న సామాన్లు తెప్పించడం, వంటవాళ్లను, అయ్యగార్లను మాట్లాడటం, రోజొక వీధి భాగోతమో, బుర్రకథో, హరికథో పెట్టించడం, వచ్చినవాళ్లకు అతిథి మర్యాదలు చేయడంలో మునిగిపోయి ఉండేవాడు. ఆ రోజుల్లో ఎన్నోరకాల మనుషులనూ, వాళ్ల ఏడుపులనూ, పిచ్చి ప్రశ్నలనూ, పరామర్శలనూ చూశాను నేను. ఎవర్ని ప్రశ్నలు అడుగుదామన్నా కుదిరేది కాదు. లచ్చుక్క భర్త సత్యనారాయణ రావు బావ మాత్రం సరస్వతక్కను ఆటపట్టిస్తూ మమ్మల్ని నవ్విస్తూ ఉండేవాడు. "మీరిద్దరు అక్కాచెల్లెళ్లు, వీళ్లిద్దరు అక్కాచెల్లెళ్లు చెవులకు ఒకేరకం గున్నాలో, జూకాలో పెట్టుకుని మరీ ఏడవండి. ఒకే తీరువి లేకపోతే చెరో చెవికి పెట్టుకుని.. ఇంకో చెవి చేత్తో మూసుకుని ఏడవడం ప్రాక్టీస్ చేయండి. అప్పుడిక ఒచ్చినోళ్లకు మీరు చెప్పనవసరం లేకుండా ఒకే తీరు గున్నాలున్నయి గనుక అక్క చెల్లెళ్లని తెలిసిపోతది. కొన్ని ప్రశ్నలన్న తప్పిచ్చుకోవచ్చు. అట్లనే ఒక్కతీరు లంగా జాకెట్లు ఉన్నవాళ్లు అట్లనే ఏసుకోండి. దానివల్ల కూడా అక్క చెల్లెళ్లని తెలుస్తది" అనేవాడు. అంతే కాదు, మా శరత్ అన్న, జగన్ అన్న, బావలు కలిసి.. ఈ పన్నెండు రోజుల్లో ఎవరు బాగా ఏడ్చారు, ఎవరు సహజంగా ఏడ్చారు, ఎవరు ఎక్కువసార్లు ఏడ్చారు.. అని పరిశీలించి దుఃఖ ప్రవీణ, ఏడుపు రాణి, శోక వీణ.. ఇలా బిరుదులు ఖరారు చేశారు. ఉంకోమ్మ దినవారాలు అయిపోయాక తీరిగ్గా బడికి వెళ్లిన నన్ను చూసి మా వరదా రెడ్డి సారు.. "రమా! నీ పేరు తీసేసినం. ఇంక బడికి రానవసరం లేదు" అనీ.. "ఏమైంది?! చదువు అడుక్కు అయింది. గారెలు, బూరెలు పైకి అయినయి" అనీ ఓ వారం రోజులు సతాయించాడు. నా మీద అభిమానంతోనే సుమా! మరో వారంలోగానే నేను మిస్సయిన నోట్స్ అన్నీ రాసుకుని, పాఠాలు నేర్చుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చానన్నది వేరే సంగతి.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..
## 2వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు




'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' ద్వారా ప్రపంచ దేశాలకు అందుతున్న సాయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే నిలిపివేసిన విషయం తెలిసిందే. మన దేశంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ సంస్థ ద్వారా భారత్‌కు అందుతున్న రూ.182 కోట్ల (21 మిలియన్ డాలర్లు) సాయాన్ని కూడా నిలిపివేశారు. ఈ క్రమంలో ట్రంప్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2 వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేశారు. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొంతమందిని మినహాయించి మిగిలినవారికి బలవంతపు సెలవులు ప్రకటించారు. ఈ విషయం యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపునకు ఫెడరల్ జడ్జి అనుమతించిన తర్వాత యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు విషయంలో ట్రంప్ యంత్రాంగం ముందుకెళ్లినట్లు తెలిసింది. తమ తొలగింపు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. కాగా, రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప.. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖను ఏర్పాటు చేశారు. దీని బాధ్యతలను టెస్లా బాస్ ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. డోజ్ బాధ్యతలు చేపట్టిన మస్క్.. ఖర్చు తగ్గింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అనేకమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసిన విషయం తెలిసిందే. కాగా, లో ప్రస్తుతం 10వేల మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నట్లు యూఎస్ మీడియా తెలిపింది. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ క్రమంలో 9,700 మందికిపైగా ఉద్యోగులను తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్లాన్ చేస్తోంది. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండేలా సవరణలు కూడా చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 18 - 03 - 2025

## భూతల స్వర్గం భూటాన్ తక్కువ బడ్జెట్‌లో వెళ్లొద్దామా



ఇండియా పక్కనే ఓ అందమైన ప్రపంచం. చుట్టూ కొండలు, మధ్యలో సుందరమైన ఆవాసాలు. ఇంకా అంతరించిపోని రాచరిక పాలన.. సుందర వనాలకు, ప్రసిద్ధిగాంచిన దేవాలయాలకు నిలయం. అదే భూటాన్ దేశం. చిన్న దేశమే కానీ చింతలేని ప్రజలు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన జీవితం గడుపుతున్న ప్రజలు వీరే కావడం మరో విశేషం. ఈ అందమైన టూర్ కోసం ఐఆర్ సీటీసీ కొత్త ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో ప్రయాణ చార్జీలు, భోజన సౌకర్యాలు, వసతి కూడా ఉన్నాయి. రాయల్ భూటాన్ ఇంటర్నేషనల్ ప్యాకేజీ పేరుతో దీనిని తీసుకొచ్చింది.

**భూతల స్వర్గం.. భూటాన్**


ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టుగా ఉండే ఈ దేశం ఇప్పుడిప్పుడే ఇంటర్నెట్ సాయంతో అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బౌద్ధ మతాన్ని అనుసరిస్తారు. వీరి సంప్రదాయ వేషధారణ ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంటుంది. హిందూ మతం రెండో అతిపెద్ద మతంగా ఉంది. కలుషితం కాని ప్రకృతి వనరులు ఈ దేశానికి మరో ప్రత్యేకత. నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే ఈ దేశం సహజ అందాలతో కనువిందు చేస్తోంది.

**భూటాన్ టూర్ ప్యాకేజీ వివరాలు..**

**తక్కువ బడ్జెట్ లోనే..**

కోల్ కతా నుంచి ఈ ప్రయాణం మొదలవుతుంది. 9 రాత్రులు, 10 పగళ్లు ట్రిప్ ఉండనుంది. ప్రతి శనివారం సీల్దా నుంచి ట్రైన్ బయలుదేరి వెళ్తుంది. ఇందుకు సంబంధించి భూటాన్ అందాలను చూపుతూ ఐఆర్ సీటీసీ విడుదల చేసిన వీడియో ఒకటి కనువిందు చేస్తోంది. టికెట్ ప్రారంభ ధర రూ. 63,900గా తెలిపింది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకోవాలనుకునేవారు ముందుగా ఐఆర్ సీటీసీ వెబ్ సైట్ కు వెళ్లి దానిలో బుక్ నౌ అనే ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు.

## ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం టాప్ 10 టిప్స్..! ఇవి ఫాలో అయ్యి చూడండి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి



గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం చేయవద్దు. వాకింగ్, జాగింగ్ లేదా శ్వాస వేగాన్ని పెంచే ఇతర వ్యాయామాలు చేయడం వల్ల గాలిలోని హానికరమైన కణాలు లోపలికి వెళ్లే అవకాశం ఉంది. తగినంత నీరు తాగడం వల్ల మీ శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి రోజు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం మంచిది. గాలి కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను ఎదుర్కోవడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మీ రోగనిరోధక శక్తిని పెంచడం. దీని కోసం విటమిన్ సి, విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు బాగా ఎక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోండి. మీరు ధూమపానం చేస్తుంటే వెంటనే మానేయాలి. ముఖ్యంగా కాలుష్యం ఎక్కువగా ఉండే నగరంలో నివసిస్తుంటే ఇది చాలా ముఖ్యం. సిగరెట్ తాగడం కంటే మీ ఊపిరితిత్తులకు హాని కలిగించేది మరొకటి ఉండదు. సిగరెట్లలోని హానికరమైన రసాయనాలు గాలిలోని హానికరమైన కణాలతో కలిసి మీ ఊపిరితిత్తులకు చాలా ఎక్కువ నష్టం కలిగిస్తాయి. ప్రతి రోజు శ్వాస వ్యాయామాలు చేయడం ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కడుపుతో శ్వాసించడం, పెదవులను దగ్గరగా ఉంచి శ్వాసించడం వంటి వ్యాయామాలు చేయవచ్చు. మీ ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి స్పృహతో కూడిన ప్రయత్నం అవసరం. అధిక కాలుష్యం ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించడం, నీటిని పుష్కలంగా తీసుకోవడం, పోషకమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం మానేయడం, శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా మీరు మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని, మొత్తం ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు.

## హైదరాబాద్ టు బెంగళూరు బుల్లెట్ రైలు.. కేవలం రెండు గంటల్లోనే



హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్–ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు–చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై–అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్–ముంబై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్–బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్–చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

## మీ ప్రియమైన వారితో బెస్ట్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? అద్భుతమైన ప్రదేశాలు ఇవే



ప్రేమికుల వారం కొనసాగుతోంది.. ఇప్పుడు ప్రేమికులంతా ఫిబ్రవరి 14 అంటే వాలెంటైన్స్ డే కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో వారు ఒకరినొకరు ప్రత్యేకంగా భావించడానికి ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలిపెట్టరు. ఆ రోజు వారిద్దరూ కలిసి ప్రపంచానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో గడపాలని కోరుకుంటారు. అదే సమయంలో కొంతమంది ప్రేమికులు మంచి, అందమైన పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్తుంటారు. మీరు కూడా ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి బయటకు వెళ్లాలనుకుంటే, ఇక్కడ మేము మీకు కొన్ని ప్రదేశాల గురించి చెబుతున్నాము. మీరు ఈ ప్రదేశాలను సందర్శించి ఒక రోజులో తిరిగి రావచ్చు. ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి వెళ్లడానికి ఉత్తమమైన ప్రదేశాలను చూడండి

**బృందావనం:** చాలా మంది జంటలు తమ భాగస్వాములతో కలిసి బృందావనం వెళ్లాలని కోరుకుంటారు. ఇది ఆధ్యాత్మిక ప్రదేశం అయినప్పటికీ, మీరు ఇక్కడ ప్రశాంతమైన రోజు కోసం వెళ్ళవచ్చు. శ్రీకృష్ణుడు, రాధా రాణిలకు అంకితం చేయబడిన ఇక్కడి ఆలయాలు చాలా అందంగా ఉంటాయి.. మీరు ఢిల్లీలో ఉంటున్నట్టయితే, బృందావన్ నుండి ఒక రోజులో ఈజీగా తిరిగి రావచ్చు.

**ముర్తల్:** మీరు ప్రయాణంతో పాటు తినడం, తాగడం ఇష్టపడే వారైతే.. ఈ ప్రదేశాన్ని సందర్శించవచ్చు. ముర్తల్ ఢిల్లీ వాసులకు ఒక ఆసక్తికరమైన ప్రదేశం. వారాంతాల్లో చాలా రద్దీగా ఉంటుంది. ఇక్కడ కొన్ని ప్రసిద్ధ ధాబాలు ఉన్నాయి. ఇక్కడ లభించే పరాఠాలు చాలా ఫేమస్. ఇక్కడ మీరు ఒక రోజంతా హాయిగా గడిపేసి తిరిగి ఇంటికి వెళ్ళే ప్రయాణ ప్రదేశాలు ఇక్కడ చాలా ఉన్నాయి. రాత్రి వేళ దూడకు జన్మనిచ్చిన గేదె.. ఉదయాన్నే చూసిన యజమాని షాక్

**ఆగ్రా:** ప్రేమ పక్షులకు ఆగ్రా అత్యంత అందమైన ప్రదేశం. ఫిబ్రవరి నెలలో ఇక్కడ వాతావరణం అంత వేడిగా ఉండదు. అంత చల్లగా ఉండదు. మీ భాగస్వామితో కలిసి ఆగ్రాలోని తాజ్ మహల్‌ని సందర్శించండి. ఆపై ఇక్కడ మరికొన్ని ఇతర పర్యాటక ప్రదేశాలను కూడా చుట్టేయండి.

**మనేసర్:** ఢిల్లీ వాసులకు కొత్తగా ఇష్టమైన ప్రదేశాలలో మనేసర్ కూడా ఒకటి. ఈ ప్రదేశం ఢిల్లీ నుండి కేవలం 55 కిలోమీటర్ల దూరంలో ఉంది. మీరు ఇక్కడికి ఒక రోజు వచ్చి హోటల్ లేదా రిసార్ట్‌లో బస చేయవచ్చు. ఇది కాకుండా, ఇక్కడ సందర్శించడానికి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి.

**దమ్దామా సరస్సు:** ఢిల్లీలో నివసించే వారు తమ భాగస్వామితో కలిసి గురుగ్రామ్‌లోని దమ్‌డమా సరస్సుకి కూడా వెళ్ళవచ్చు. ఇక్కడ మీరు బోటింగ్ ఆనందించవచ్చు. ఇది కాకుండా, మీరు ఇక్కడ క్యాంపింగ్ మరియు కొన్ని కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు. ఈ ప్రదేశం ఒకే రోజులో సందర్శించడానికి కూడా బాగుంటుంది.

## భారతదేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న రెండు క్యాన్సర్లు.. మహిళలకు ప్రమాదం!



ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరణాలకు క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. నేడు ప్రపంచం మొత్తం దాని గుప్పిట్లో ఉంది. కొత్త క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశం కూడా ఈ ప్రమాదకరమైన వ్యాధికి అతీతంగా లేదు. ఇది వేగంగా వ్యాపిస్తోంది. మనం డేటాను పరిశీలిస్తే.. 2019 లో భారతదేశంలో దాదాపు 12 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం 9.3 లక్షల మరణాలు సంభవించాయి. ఇది ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. క్యాన్సర్ ప్రధానంగా యువత, మహిళలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, ఇటీవలి డేటా ప్రకారం.. రెండు రకాల క్యాన్సర్లు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెంది మరణానికి కారణమవుతున్నాయి.

**మహిళలు బాధితులుగా మారుతున్నారు:** ఓలా నుంచి మరో కొత్త స్కూటర్.. ఒక్కసారి ఛార్జ్‌తో 320 కి.మీ దూరం! లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి జెపి నడ్డా సమాధానంగా నేషనల్ నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) పోర్టల్‌ను ఉటంకిస్తూ, దేశంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, పెద్ద సంఖ్యలో మహిళలు దీనికి బలైపోతున్నారని అన్నారు. ఈ రెండు రకాల క్యాన్సర్లకు ఇప్పటివరకు 23 కోట్లకు పైగా పరీక్షలు జరిగాయని ఆయన అన్నారు. దేశంలో ఎంత మంది మహిళలు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు? దేశంలో 14 కోట్లకు పైగా మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. ఈ కాలంలో 57,184 మంది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించారు. వారిలో 50,612 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. దీనితో పాటు, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం కూడా వేగంగా పెరుగుతోంది. దేశంలో 9 కోట్లకు పైగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర మంత్రి నడ్డా తెలిపారు. ఈ వ్యాధి 96,747 మంది మహిళల్లో గుర్తించారు. దీని కింద 86,196 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. %చీూ-చీజణ% కింద నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల (%చీజణ%లు) నిర్ధారణ, నిర్వహణ కోసం 2018లో కేంద్ర ప్రభుత్వం జాతీయ %చీజణ% పోర్టల్‌ను ప్రారంభించింది.

## చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు శుభవార్త.. ఈసారి వారికి ప్రత్యేక సౌకర్యం



చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు యాత్ర ట్రస్ట్ గొప్ప శుభవార్త ప్రకటించింది. ఈ సంవత్సరం చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభమవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగ నాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమయ్యే చార్ ధామ్ యాత్ర సందర్భంగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు, ఇంటర్నెట్‌ను ఉపయోగించలేని యాత్రికులు ఎటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండటానికి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా చేయబడుతుంది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి యాత్ర ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాత్ర పరిపాలన గత తప్పుల నుండి నేర్చుకుని, ఈసారి ప్రయాణీకుల నమోదు విధానాన్ని మార్చాలని నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ ఇబ్బంది నుండి ఉపశమనం పొందేలా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇబ్బంది పడకుండా ఉండటానికి 40 శాతం రిజిస్ట్రేషన్లు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని పాండే చెప్పారు. గతసారి, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎంపిక అందుబాటులో లేకపోవడం వల్ల యాత్రికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. హిమాలయ దేవాలయాలకు సాంప్రదాయ ప్రయాణ క్రమాన్ని రిజిస్ట్రేషన్ తర్వాత యాత్రికులకు ఇచ్చిన స్లాట్‌లలో జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. 30 రోజుల పాటు ఉదయాన్నే బార్లీ నీరు తాగండి.. మీ శరీరంలోమ్యాజిక్ లా చార్‌ధామ్ యాత్ర మార్గాల్లోని అన్ని పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని పాండే ప్రజా పనుల శాఖను ఆదేశించారు. ఈసారి యాత్ర మార్గంలో ప్రతి పది కిలోమీటర్లకు చీతా పోలీస్ లేదా హిల్ పెట్రోలింగ్ యూనిట్ బృందాన్ని మోహరించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గర్వాల్ డివిజన్ రాజీవ్ స్వరూప్ కూడా సమావేశానికి హాజరయ్యారు. చార్‌ధామ్ యాత్ర కోసం దాదాపు రెండు వేల బస్సులను సిద్ధం చేశారు.. అవసరమైతే, కుమావోన్ డివిజన్ నుండి మరిన్ని బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## భారతదేశంలో బ్రిటిష్ పాలన లేని ఏకైక రాష్ట్రం..! తెలిస్తే షాక్ అవుతారు..!


బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఎలా స్వాధీనం చేసుకుని వందల సంవత్సరాలు పాలించారో మనందరికీ తెలుసు. వారు భారతీయ ప్రజలను చాలా దోచుకున్నారు. కానీ ఈ దేశంలో ఒక రాష్ట్రంలో వారి పాలించే కల నెరవేరలేదు. వారు దానిని ఎప్పటికీ జయించలేకపోయారు. ఈ రాష్ట్రం బ్రిటిష్ వారి అణచివేత నుండి ఎలా తప్పించుకోగలిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోవాజి**

ఈ రాష్ట్రంలో సంపద లేదని లేదా అందంగా లేదని కాదు. దాని అందానికి పర్యాటకుల మొదటి ఎంపిక ఇప్పటికీ ఇదే. సముద్రం చుట్టూ ఉన్న చాలా అందమైన రాష్ట్రం గోవా గురించి మనం మాట్లాడుతున్నాం. పోర్చుగీస్ వారు ఈ రాష్ట్రాన్ని బ్రిటిష్ పాలన నుండి కాపాడారు.

**పోర్చుగీస్ రాక**

బ్రిటిష్ వారికి ముందే పోర్చుగీస్ వారు 1498 సంవత్సరంలో భారతదేశానికి చేరుకున్నారు. వాస్కోడాగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్న తర్వాతనే పోర్చుగీస్ వారు ఇక్కడ వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఈ సమయంలో బ్రిటిష్ వారికి పోర్చుగీస్ వారికి మధ్య అనేక యుద్ధాలు జరిగాయి. కానీ గోవా ఎప్పుడూ బ్రిటిష్ వారి ఆధీనంలో లేదు.



**బ్రిటిష్ వారి రాక**

బ్రిటిష్ వారు 1608లో భారతదేశంలోని సూరత్‌కు చేరుకున్నారు. వారు వ్యాపారం చేస్తూ భారతీయ వనరులను సంపదను తమ దేశానికి తరలించారు. క్రమంగా వారు దేశాన్ని ఆక్రమించడం కూడా ప్రారంభించారు. అయితే వారు 1947లో భారతదేశాన్ని విడిచి వెళ్లవలసి వచ్చింది.

**గోవా విముక్తి**


భారతదేశంలోని గోవా రాష్ట్రం వారి పాలనలో లేదు. దేశం మొత్తం స్వాతంత్ర్యం పొందినప్పటికీ.. గోవా పోర్చుగీస్ పాలనలోనే ఉంది. పోర్చుగీస్ వారు భారతదేశంలో దాదాపు 400 సంవత్సరాలు ఉన్నారు.

**స్వాతంత్ర్యం తర్వాత కూడా..**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కొన్ని సంవత్సరాలు గోవా పోర్చుగీస్ వారి పాలనలో కొనసాగింది. తరువాత గోవాను 1961లో పోర్చుగీస్ వారు విడిచి వెళ్లడంతో గోవా రాష్ట్రం భారతదేశంలో పూర్తిగా కలిసిపోయింది.

## గాజాకు తిరిగి వచ్చే హక్కు పాలస్తీనియన్లకు ఉండదు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**



యుద్ధభూమిగా మారిన గాజాను అమెరికా స్వాధీనంలోకి తెచ్చుకుంటుందని గతంలో చెప్పిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో ఆసక్తికర ప్రకటన చేశారు. గాజా అమెరికా ఆధీనంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాంతంలోకి తిరిగి వచ్చే హక్కును పాలస్తీనావాసులకు ఇవ్వబోమని చెప్పారు. ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో తాము నివాసముండే స్థలం గాజాయేనని పాలస్తీనావాసులు భావిస్తుండగా, వారిలో ఆ భావన తొలగేలా కృషిచేయాలని ట్రంప్ తన మిత్రదేశాలైన జోర్డాన్, ఈజిప్టుపై ఒత్తిడి తెస్తున్నారు. ఆయన మాట్లాడుతూ "పాలస్తీనియన్లకు ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుంచి కొంచం దూరంలో సురక్షితమైన ఆవాసాలను నిర్మిస్తాం. ఈలోగా ఈ ప్రాంతాన్ని నేను తీసుకుంటాను. భవిష్యత్తులో దీన్నొక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా చూడండి. ఇది చాలా అందమైన ప్రదేశం. పెద్దగా సొమ్ము కూడా అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, పాలస్తీనాను సౌదీ అరేబియాలో ఏర్పాటు చేసుకోవాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు తగినంత భూమి సౌదీలో ఉందన్నారు. 'సౌదీ ప్రజలు సౌదీ అరేబియాలో పాలస్తీనాను ఏర్పాటు చేసుకోవచ్చు. అక్కడ చాలా భూమి ఉంది. అక్టోబరు 7 ఘటనల తర్వాత ఇక్కడ పాలస్తీనా ఏర్పాటును మేం అనుమతించం' అని తేల్చిచెప్పారు. నెతన్యాహూ వ్యాఖ్యలను సౌదీ తీవ్రంగా ఖండించింది.

## ఇలా కాళ్ల మధ్య దిండు పెట్టుకుని పడుకుంటే ఊహించని లాభాలు ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే



వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాళ్ల మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అది ఎడమ వైపున అయినా లేదా కుడి వైపున అయినా మంచిదే అంటున్నారు. మీ ఎడమ లేదా కుడి వైపు పడుకునేటప్పుడు మీ కాళ్ళ మధ్య దిండును ఉంచుకోవడం మీ వెన్నెముకకు చాలా మంచిదని చెబుతున్నారు. ఈ అలవాటు మీ వెన్నెముకను నిటారుగా ఉంచడానికి సహాయపడుతుంది. నిటారుగా నిద్రపోవడం వల్ల తుంటి, దిగువ వెన్నెముకలో సమస్యలు వస్తాయి. ఇలా దిండుతో నిద్రపోతే మీకు ఎలాంటి సమస్యలు ఉండవని సూచిస్తున్నారు. ఎక్కువసేపు కూర్చుని పనిచేసే వారికి వెన్నెముక వంగిపోయే అవకాశం ఉంది. అందుకే మీరు మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోయినప్పుడు అది మీ వెన్నెముకపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇది వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం వల్ల శరీర స్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారికి దిండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. మన దినచర్యలో నిద్ర ఒక ముఖ్యమైన భాగం. ఇది మన శరీరానికి విశ్రాంతినిస్తుంది. అలసట నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది. రోజూ తగినంత నిద్ర రాకపోవడం వల్ల డిప్రెషన్, డయాబెటిస్, ఊబకాయం, గుండెపోటు, అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వస్తాయి. ఇంకా, నిద్ర లేమి వల్ల కళ్ళు ఉబ్బడం, నల్లటి వలయాలు, చిరాకు, జ్ఞాపకశక్తి కోల్పోవడం, గందరగోళం, త్వరగా నిర్ణయాలు తీసుకోలేకపోవడం, సమాచారాన్ని విశ్లేషించలేకపోవడం, ఆకలి లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## దేశ అత్యున్నత పురస్కారం.. అది బంగారు పతకం కాదట దేంతో చేస్తారంటే



వివిధ రంగాల్లో అసాధారణమైన విశిష్ట సేవలను అందించిన వారి గౌరవార్థం భారత ప్రభుత్వం ఈ భారతరత్న అవార్డులను ప్రకటిస్తుంది. ఇది దేశంలో అత్యున్నత పౌరపురస్కారం. గతేడాది రికార్డు స్థాయిలో ఐదుగురికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారాలను ప్రకటించింది. కర్పూరి ఠాకూర్, లాల్ కృష్ణ అద్వానీ, చౌదరి చరణ్ సింగ్, మన తెలుగు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్‌ను భారతరత్న వరించింది. ఈ ఏడాది కూడా కొందరికి భారత రత్న ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. రతన్ టాటా, మన్మోహన్ సింగ్‌తో పాటు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం తదితరులు భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత రత్న పతకం గురించి ఈ అసక్తికరమైన విషయాలు మీ కోసం..

### అది బంగారు పతకం కాదు..

ఈ పురస్కారంతో అందుకునే వారికి ప్రశంసాపత్రం, మెడల్ తో పాటు ప్రభుత్వం మరెన్నో సౌకర్యాలను కూడా కల్పిస్తుంది. కొన్ని ప్రాధాన్యతలను కూడా ఇస్తుంది. ప్రత్యేక ప్రభుత్వ కార్యకలాపాలకు కూడా వారికి ఆహ్వానం అందుతుంది. ఈ పురస్కారం వేడుకలో పాల్గొనడమే గర్వకారణంగా భావిస్తారు. ఇక రాష్ట్రపతి చేతుల మీదుగా భారత రత్న పతకాన్ని మెడలో ధరించిన సమయం ఎంతో ఉద్విగ్నతకు లోనవుతారు. ఇందులో అందించే మెడల్ ను పలువురు తమ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తుంటారు. అయితే దీనిని చూడగానే సహజంగా అంతా అనుకునేది ఇది బంగారు పతకం అయ్యుంటుందని.. కానీ అది నిజం కాదు.

### రాగికి మెరుగులద్ది..

భారత రత్న పతకం తయారీకి వెండి, బంగారం వంటి విలువైన లోహాలను అసలే వాడరట. ఈ మేరకు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో అందించిన సమాచారం మేరకు తెలుస్తోంది. భారత రత్నకు ఎంపికైన వారికి రాష్ట్రపతి సంతకం చేసిన సర్టిఫికెట్ ను ఇస్తారు. అలాగే దీంతో పాటు ఇచ్చే మెడల్ రావి ఆకు ఆకారంలో ఉండి దానిపై సూర్యుడి ఆకారం మరోవైపు మూడు నాలుగు సింహాల గుర్తు దాని కింద సత్యమేవ జయతే అని హిందీలో రాసి ఉంటుంది. అయితే దీని తయారీకి స్వచ్ఛమైన రాగి లోహాన్ని వాడటం విశేషం. దీని పొడవు 5.8 సెం.మీ, వెడల్పు 4.7 సెం.మీ, 3.1 సెం.మీ మందంతో తయారు చేస్తారు. పైపూతగా ఆకుపై ఉన్న సూర్యుడి చిత్రానికి ప్లాటినంతో తయారు చేస్తారు.

### దేశంలో ఒక్కచోటే తయారీ..

భారత రత్న పతకాలను దేశంలో ఒకే చోట తయారు చేస్తారు. ఈ బాధ్యతను భారత ప్రభుత్వం కోల్ కతా మింట్ కు అప్పగించింది. అనుభవజ్ఞులైన కళాకారులతో దీనిని తయారు చేయిసతారు. 1757లో కోల్ కతా మింట్ ను స్థాపించగా అప్పటి నుంచే దీని తయారీని ఇక్కడే చేస్తున్నారు. భారత రత్న ఒక్కటే కాదు పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మ శ్రీ, పరమవీరచక్ర వంటి అన్ని ఇతర అవార్డులను కూడా మింట్ లోనే తయారు చేయిస్తుంది భారత ప్రభుత్వం.

# వెల్ కం టూ మై ఫ్రెండ్ మోదీకి స్వాగతం



భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఘన స్వాగతం పలికారు. పారిస్‌లో ఏఐ సమ్మిట్‌కు సహ అధ్యక్షత వహించే ముందు జరిగిన విందులో మోదీని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. వెల్ కం టూ మై ఫ్రెండ్.. మోదీకి స్వాగతం పలికిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్రధాని నరేంద్ర మోదీ కి ఫ్రాన్స్ లో ఘన స్వాగతం లభించింది. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్(%జుఎఝఅబవశ్రీ మీఝఎతీశీఅ%).. వెల్ కం టూ మై ఫ్రెండ్ మోదీ అంటూ స్వాగతం పలికారు. ఈ క్రమంలో పారిస్‌లో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ మూడో ఎడిషన్‌కు మోదీ సహ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమ్మిట్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అణుశక్తి సహా ఇతర ఆధునిక సాంకేతికతలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐ టెక్నాలజీ సీఈఓలు సహా పలువురు నాయకులకి కీలక వేదికగా మారింది.

### ద్వైపాక్షిక సంబంధాలపై..

దీంతోపాటు భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ప్రధాని మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడితో కలిసి చర్చించనున్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సురక్షితంగా అభివృద్ధి చేయడంపై ఫోకస్ చేయనున్నారు. అలాగే ఈ సమ్మిట్ యూకే, దక్షిణ కొరియా వంటి దేశాల్లో గతంలో జరిగిన సమ్మిట్లలో కొనసాగుతున్న ఆవిష్కరణలపై మరింతగా చర్చిస్తారు. ఈ సమ్మిట్ కైవలం సాంకేతికతపై మాత్రమే ఫోకస్ చేయకుండా, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న రంగంలోని సవాళ్లు, అవకాశాల గురించి కూడా చర్చించేందుకు వేదికగా ఉంటుంది.

### మోదీ ప్రసంగం..

ఈ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానంగా నైతిక, బాధ్యతాయుతమైన వినియోగంపై చర్చిస్తారు. ఈ సమ్మిట్‌లో భాగంగా ప్రధానమంత్రి మోదీ.. ఏఐ టెక్నాలజీ భవిష్యత్తులో అందించే అవకాశాలపై ప్రపంచ నాయకులతో కలిసి చర్చించనున్నారు. ప్రధాని మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ ఇద్దరూ కూడా ఫోరంలో ప్రసంగిస్తారు. ఈ ఫోరం భారతదేశం, ఫ్రాన్స్ వ్యాపార రంగం మధ్య అనుసంధానాన్ని మరింత బలపరుస్తుంది. ప్రపంచ నాయకులు, టెక్నాలజీ ల సమావేశానికి సహ అధ్యక్షత వహించడం గౌరవంగా ఉందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు.

### ఇటర్ వ్యవస్థ..

ఇటర్ సైట్ సందర్శన తర్వాత ప్రధాని మోదీ తన ఫ్రాన్స్ పర్యటన పూర్తవుతుంది. (అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్) ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్. ఇది క్లీన్ న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపొందించబడింది. భారత్ ప్రాజెక్టులో కీలక భాగస్వామిగా ఉంది. ద్వారా ప్రపంచానికి సురక్షితమైన శక్తి వనరులను అందించేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి.

# రాబోయే నాలుగేళ్లలో 63లక్షల ఎయిడ్స్ మరణాలు!



**అనాథలవ్వనున్న 34 లక్షల చిన్నారులు**
**ఐరాస ఎయిడ్స్ విభాగం ఆందోళన**
**ట్రంప్ సాయం నిలిపివేయడమే కారణం!!**

ఎయిడ్స్ మహమ్మారి 2029కల్లా విశ్వరూపం చూపే ప్రమాదముందని ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఎయిడ్స్ విభాగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అమెరికా ఇస్తున్న అంతర్జాతీయ సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయమే ఇందుకు కారణమని ఐరాస ఆరోపిస్తోంది.

మూడు దశాబ్దాలకు పైగా ఐరాస 160కి పైగా దేశాల్లో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను చేపడుతోంది. ఐరాసకు అమెరికా ఏటా పేదరిక నిర్మూలన, వ్యాధుల నిర్మూలన, మానవతాసాయానికి రూ.3,83,160 కోట్లను విరాళంగా అందజేస్తోంది. ఈ విరాళాలను యూఎస‌ఎయిడ్ ఫండ్ నుంచి పంపిణీ చేస్తారు. ఈ ఎయిడ్‌లో పనిచేసే 13 వేల మంది సిబ్బందిని తొలగించడమే కాకుండా.. గ్రాంట్లపై 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తూ ట్రంప్ ఉత్తర్వులిచ్చారు. దాంతో.. యూఎన్‌ఎయిడ్స్‌కు అందే విరాళాలు కూడా నిలిచిపోయాయి. ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్న ఇథియోపియా, ఉగాండా, మొజాంబిక్ వంటి దేశాలకు అమెరికా నుంచి ఏటా రూ.3,498 కోట్ల సాయం అందుతుందని, ఈ సాయం ఆగిపోతే.. ఎయిడ్స్ కేసులు ఏ స్థాయిలో పెరుగుతాయో ఊహించలేమని ఐరాస ఎయిడ్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విన్నీ బయాన్‌యిమా ఆందోళన వ్యక్తం చేశారు. "2029 కల్లా 63 లక్షల ఎయిడ్స్ మరణాలు సంభవిస్తాయి. కొత్తగా 87 లక్షల మంది ఎయిడ్స్ బారిన పడే ప్రమాదముందని అంచనా. అంతేకాదు.. ఎయిడ్స్ బాధితుల పిల్లలు సుమారు 34 లక్షల మంది అనాథలుగా మారుతారు" అని ఆమె ఆమె వాపోయారు. కాగా, యూఎస‌ఎయిడ్‌కు నిధులను నిలిపివేయడానికి కారణాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత ఈలాన్ మస్క్ ఇప్పటికే పలు వేదికలపై వివరించారు. యూఎన్‌ఎయిడ్‌లో పనిచేస్తున్న వారు ఉగ్రవాదులు/తీవ్రవాదులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. అందుకే.. ఆ సంస్థలో పనిచేస్తున్న వారిని తొలగించామన్నారు.

# కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడే 5 అద్భుతమైన డ్రింక్స్ ఇవి రోజూ తాగి చూడండి



శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఇలాంటి తీవ్రమైన పరిస్థితులు రాకుండా ఉండాలంటే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడం చాలా ముఖ్యం. యూరిక్ యాసిడ్ స్థాయిలను సహజంగా నియంత్రించడంలో సహాయపడే 5 ఆయుర్వేద డ్రింక్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అల్లం-పసుపు టీ

ఈ రెండు సుగంధ ద్రవ్యాలు ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. పసుపులో కర్కుమిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. అల్లంలో కూడా అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లం-పసుపు టీ కిడ్నీ ఆరోగ్యానికి మంచిది. ఈ టీని తాగడం వల్ల యూరిక్ యాసిడ్ తగ్గి కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

### గుమ్మడికాయ రసం

గుమ్మడికాయలో పోషకాలు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి. అందువల్ల ఇది యూరిక్ యాసిడ్ స్ఫటికాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

### గిలోయ్ జ్యూస్

ఇది ఒక సాధారణ ఆయుర్వేద ఔషధం. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీఆక్సిడెంట్. ఇది నిర్విషీకరణ యూరిక్ యాసిడ్ నిర్వహణలో సహాయపడుతుంది.


### తేనె-నిమ్మ నీరు

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అదనపు యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపే యాంటీ ఆక్సిడెంట్. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

### సెలెరీ రసం

ఆకుకూరల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రపడతాయి. ఇది యూరిక్ యాసిడ్‌తో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉంది. ఈ డ్రింక్స్ యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి.

## చెల్లెలితో స్పీకర్ ఆన్ చేసి ఫోన్ సంభాషణ.. ఏకంగా రూ.18 వేల జరిమానా!



మన దేశంలో వాహనాలు, ఊరేగింపుల రణగొణ ధ్వనులు సర్వసాధారణంగా మారిపోయాయి. విసిగించేలా ఉన్న శబ్దాలు వింటూ ఏమీ చేయలేక అనేక మంది మౌనంగానే ఇబ్బంది పడుతుంటారు. శబ్ద కాలుష్యం విషయంలో ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే, ప్రజల్లో ఇంకా పూర్తి స్థాయి మార్పు రాకపోవడంతో శబ్దకాలుష్యం తప్పట్లేదు. అయితే, పాశ్చాత్య దేశాలు శబ్ద కాలుష్యం, బహిరంగ ప్రదేశాల్లో ప్రజల నడవడికి సంబంధించి ఎంత నిక్కచ్చిగా ఉంటాయో చెప్పే ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది (%ఎఱతీఝశ్రీ) వామ్మో.. కుంభమేళాకు ఇంత క్రేజా.. సీటు దొరక్క రైలు ఇంజన్‌లోకి ఎక్కేసిన ప్రయాణికులు! ఫ్రాన్స్‌లో ఈ ఘటన వెలుగు చూసింది. డేవిడ్ అనే వ్యక్తి నాంటెస్ రైల్వే స్టేషన్‌లో తన సోదరితో స్పీకర్ ఆన్ చేసి ఫోనులో మాట్లాడం ప్రారంభించారు. ఈ క్రమంలో రైల్వే అధికారి ఒకరు సమీపించి స్పీకర్ ఆన్ చేయకుండా మాట్లాడాలని తెలిపాడు. లేకపోతే జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చరించాడు. ఇది విని డేవిడ్ కాస్త తికమక పడ్డాడు. సదరు అధికారి జోక్ చేస్తున్నాడని అనుకున్నాడు. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడంపై కూడా ఆంక్షలు ఉన్నట్టు అతడు గతంలో ఎప్పుడూ వినలేదు. దీంతో, అధికారి హెచ్చరికను లైట్ తీసుకున్నాడు. యథాప్రకారం, తన సోదరితో కాల్ కొనసాగించాడు. ఇది చూసిన అధికారికి కోపం నషాళానికి అంటింది. వెంటనే మరో ఆలోచన లేకుండా డేవిడ్ వద్దకు వచ్చి ఏకంగా 150 యూరోల చలానా విధించాడు. ఆ మేరకు రిసీట్ కూడా ఇచ్చాడు. దీంతో, షాకవ్వడం డేవిడ్ వంతయ్యింది. అయితే, ఈ జరిమాన టైం ప్రకారం చెల్లించకపోవడంతో అది 200 యూరోలకు పెరిగింది. ఇలాగైతే లాభం లేదనుకున్న డేవిడ్ విషయాన్ని కోర్టులో తేల్చుకునేందుకు డిసైడ్ అయ్యాడు. ఈ మేరకు ఓ లాయర్ సాయం కూడా తీసుకున్నాడు. అయితే, స్మార్ట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో శబ్ద కాలుష్యానికి సంబంధించి పలు దేశాల్లో నిబంధనలు మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ ఆన్ చేసి వీడియోలు చూడటం లేదా ఇతరులతో ఫోన్‌లో మాట్లాడటం కొన్ని ప్రాంతాల్లో అస్సలు అనుమతించట్లేదని కొందరు చెబుతున్నారు. మన వ్యక్తిగత విషయాలు బిగ్గరగా మాట్లాడితే శబ్దకాలుష్యంతో పాటు ఇతరులకు ఇబ్బందికరంగా ఉంటుందని చెబుతున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 18 - 03 - 2025

## మహిళలకు షాక్ పెరిగిన బంగారం ధరలు తులం ఎంత ఉందంటే



భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టమో చెప్పక్కర్లేదు. పండగలు, శుభకార్యలకు బంగారు నగలు కొనుగోలు చేస్తుంటారు. కానీ ఇప్పుడు పసిడి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న పసిడి ధరలు చూసి షాకవుతున్నారు జనాలు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈరోజు ఫిబ్రవరి 6న ఉదయం 7 గంటల సమయంలో దేశీయ మార్కెట్లో పసిడి ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిన్న తులం బంగారం ధర రూ.82 వేలు దాటింది. మరీ ఈరోజు ఎంత ఉందో తెలుసుకుందాం. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. నిన్నటితో పోలిస్తే బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు వచ్చాయి. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. ఇక హైదరాబాద్ లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 1040 మేర పెరిరిగి రూ.86,240 వద్దకు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.950 పెరగడంతో తులం రేట్ రూ.79,050కు చేరింది. ఇక విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ఐఫోన్‌లో నయా ఫీచర్.. ఇక ఆ సమస్యలకు చెక్..!




2025 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఆపిల్ కంపెనీ ఆర్థిక ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ త్రైమాసిక ఆదాయం 124.3 బిలియన్లకు చేరుకుందని, గతేడాదితో పోల్చితే నాలుగు శాతం ఎక్కువని తెలిపారు. అలాగే ఆపిల్ ఇంటిలిజెన్స్ ను ఏప్రిల్ నెలలో భారతదేశంలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. అక్కడ స్థానికీరించిన ఇంగ్లిషుతో పాటు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ ను మరింత ముందుకు తీసుకువెళ్లే విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిమ్ కుక్ మాట్లాడుతూ ఐఫోన్ ఇన్ స్టాల్ బేస్ ఆల్ టైమ్ హైకి పెరిగిందని తెలిపారు. డిసెంబర్ త్రైమాసికంలో యూఎస్ఏ, చైనా, ఇండియా, యూకే, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ లలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో గొప్ప ఫలితాలను సాధించామని, ముఖ్యంగా ఇండియాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ త్రైమాసికంలో అక్కడ ఐఫోన్ అత్యధికంగా అమ్ముడైన మోడల్ గా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాలో నాలుగు కొత్త దుకాణాలను ప్రారంభిస్తామన్నారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్, మూడో అతి పెద్ద పీసీ, టాబ్లెట్ల మార్కెట్ గా ఇండియా పేరు గాంచిందన్నారు. ఆపిల్ కంపెనీ కొత్త సీఎఫ్ వో కెవాన్ ఫరేఖ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ తమ ఫోన్లకు బలమైన డిమాండ్ ఉందన్నారు. దీని కారణంగానే తమ వాటాదారులకు 30 బిలియన్ డాలర్లకు పైగా తిరిగి ఇవ్వడానికి అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ పనిచేయాలంటే తాజాగా విడుదల చేసిన ఐవోఎస్ 18.2, ఐప్యాడ్ ఓఎస్ 18.2, మ్యాక్ఓఎస్ సెక్యూరియా 15.2 తదితర ఫీచర్లు ఉండాలి. లేకపోతే అప్ డేట్ చేసుకోవాలి. ఈ ఏఐ ఫీచర్ కు ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ సపోర్టు చేస్తాయి. అలాగే ఐప్యాడ్ లకు సంబంధించి ఏ17 చిప్, ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లతో పనిచేస్తుంది. మ్యాక్స్ ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లలో అందుబాటులో ఉంటుంది.

## రతన్ టాటా రూ.15 వేల కోట్లు ఎవరికి వస్తాయి? వీలునామాలోని వ్యక్తుల పేర్లపై గందరగోళం ఎందుకు?

రతన్ టాటా ఈ రోజు మన మధ్య లేకపోవచ్చు కానీ ఆయన చేసిన కృషి, జ్ఞాపకాలు, ఆయన నిర్మించిన సంస్థలు ఎప్పటికీ నిలిచి ఉంటాయి. కానీ ఆయన మరణానంతరం ఆయన ఆస్తి విలువ రూ.15,000 కోట్లు ఉండటంపై ఆందోళనలు పెరిగాయి. రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్ టాటా వీలునామాలో చాలా మంది పేర్లు ఉన్నాయి. కానీ రతన్ టాటా రూ. 15,000 కోట్లు ఎవరికి లభిస్తాయనే దానిపై ఇప్పటికీ గందరగోళం ఉంది?

**వీలునామాలో ఈ వ్యక్తుల పేర్లు:**

రతన్ టాటా వీలునామాలో అతని ఫౌండేషన్, అతని సోదరుడు జిమ్మీ టాటా, అతని సవతి సోదరీమణులు షిరిన్, డీనా జీజీభోయ్, అతని ఇంటి సిబ్బంది ఉన్నారు. అతని వీలునామాలో అతనికి దగ్గరగా ఉన్నవారి కోసం ఆలోచనాత్మక ఏర్పాట్లు జరిగాయి. అందులో ఈ వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి.


### ఎవరికి డబ్బు వస్తుంది?

రతన్ టాటా ఈ ఫౌండేషన్ ను ఆయన వ్యక్తిగత డబ్బుతో నిర్వహిస్తోంది. దీని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతాయి. కానీ ట్రస్టీలను ఎవరు ఎన్నుకుంటారో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎందుకంటే రతన్ టాటా తన వీలునామాలో దీనికి సంబంధించి ఎటువంటి స్పష్టమైన సూచనలు ఇవ్వలేదు. ఇప్పుడు అటువంటి పరిస్థితిలో టాటా గ్రూప్‌తో అనుబంధించబడిన వ్యక్తులు ట్రస్టీ కోసం నిష్పాక్షిక వ్యక్తి సహాయం తీసుకోవచ్చు. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ఈ కేసులో సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తిని మధ్యవర్తిగా నియమించవచ్చు. ఇది ట్రస్టీని ఎంచుకునే హక్కు ఎవరికి ఉందో నిర్ణయిస్తుంది. టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తులు, టాటా కుటుంబం లేదా టాటా ట్రస్ట్ సభ్యులు?

### రతన్ టాటా నికర విలువ:

రతన్ టాటా 2022 సంవత్సరంలో సామాజిక సేవ కోసం, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్ సంస్థలను స్థాపించారు. వీటిని తన డబ్బుతో నిర్వహిస్తున్నారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థ టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లోని లో రతన్ టాటాకు 0.83% వాటా ఉంది. హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం, రతన్ టాటా వ్యక్తిగత నికర విలువ రూ.7,900 కోట్లు. కానీ ఆయన కంపెనీలలో వాటాల కారణంగా ఆయన నికర విలువ రూ. 15,000 కోట్లకు పైగా ఉందని వర్గాలు తెలిపాయి.

### కోట్లాది రూపాయలు ఏమవుతాయి?



రతన్ టాటా తన సంపాదనను సామాజిక సేవకు ఖర్చు చేసేవారు. అటువంటి పరిస్థితిలో అతని ఆస్తులలో ఎక్కువ భాగం ద్వారా నిర్వహించబడుతుందని, మిగిలినవి ట్రస్ట్ ద్వారా చూసుకుంటారని భావిస్తారు. అతని లగ్జరీ కార్లతో సహా అతని అన్ని వాహనాలను కూడా వేలం వేసి, వచ్చిన డబ్బును కి విరాళంగా ఇస్తారు. రతన్ టాటా తన డబ్బును సామాజిక సేవ కోసం ఉపయోగించాలని కోరుకున్నారు. రతన్ టాటా .ను స్థాపించారు. శాస్త్రి, బుర్జిస్ తారాపోర్‌వాలా హోల్డింగ్ ట్రస్టీలుగా నియమించారు. కానీ ఇప్పుడు ట్రస్టీ ఎవరు అవుతారనే దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. రతన్ టాటా తన వీలునామాలో డారియస్ ఖంబట్టా, మెహ్లి మిస్త్రీ, షిరిన్, దయానా జెజీభోయ్‌లను ఎగ్జిక్యూటివ్‌లుగా ఎన్నుకున్నారు. ఖంబాటా ఒక సీనియర్ న్యాయవాది, రతన్ టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తి కూడా. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా వీలునామాలో ఆస్తి నిర్వహణ గురించి నిర్దిష్ట సూచనలు లేకపోతే, మరణించిన వ్యక్తి కోరికల ప్రకారం వ్యవహరించడం కార్యనిర్వాహకుల బాధ్యత అని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది.

## ఇల్లు కొన్నప్పుడు, అమ్మినప్పుడు ప్రభుత్వం రూ. లక్ష ఎందుకు వసూలు చేస్తుంది? ఇదే కారణం!







సగటు వ్యక్తి ఇల్లు కట్టుకోవడానికి తన జీవితాంతం పొదుపు చేస్తాడు. కానీ అతను ఇల్లు కొనాలనుకున్నప్పుడు, ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలి. ప్రభుత్వం ప్రతిసారీ పన్నులు ఎందుకు వసూలు చేస్తుందో తెలుసుకోండి. ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.. ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

1 / 5

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.



నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

2 / 5

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

3 / 5



ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

4 / 5

ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది.

## తక్కువ ధరలో బెస్ట్ బైక్ కావాలా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్ ఫైవ్ బ్రాండ్లు ఇవే







మన దేశంలో మోటారు సైకిళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తమ అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. తిండి, బట్ట, ఇల్లుతో పాటు బైక్ కూడా కనీస వసతుల సరసన చేరింది. మన దేశంలో చాలా మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలే ఉంటారు. వారికి వచ్చే ఆదాయాలు కూడా పరిమితంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఖరీదైన బైక్ లను కొనుగోలు చేయడం వారికి సాధ్యం కాదు. అయితే మంచి పనితీరు, అధిక మైలేజ్, స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటూ తక్కువ ధరలో లభించే మోటారు సైకిళ్లు మార్కెట్ లో చాలా ఉన్నాయి. కేవలం లక్ష రూపాయల ధరలో అందుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీల ద్విచక్ర వాహనాల గురించి తెలుసుకుందాం. దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

1 / 5

స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.





స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.

2 / 5

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.


3 / 5

పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000. పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000.

4 / 5

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.




### ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు

## ఏది బెస్ట్ పాత, కొత్త విధానాల్లో తేడాలివే

నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్ఆర్ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు. బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది. అంతకంటే ఎక్కువ సంపాదించే వారుమాత్రం తమ పెట్టుబడులు, ఇతర తగ్గింపులను లెక్కించుకోవాలి. పాత విధానంలో వచ్చే మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు ఉంటుందో గమనించి, దాని ప్రకారం పన్ను చెల్లించాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332